


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 11, జనవరి 2026 16 పేజీలు





# దగాకోర్.. వ్యవసాయ విస్తరణాధికార్లు

## అప్పనంగా ప్రమోషన్లు కొట్టేందుకు భారీ కుట్ర

- యథేచ్ఛగా మూడవ సంవత్సర ప్రశ్నాపత్రాల లీక్
- ఆలస్యంగా పట్టుబడ్డ మోసగాళ్ళు
- అశ్వారావుపేట కేంద్రంగా అక్రమం
- ఇన్‌సర్వీస్ ఉద్యోగులతో యూనివర్సిటీ సిబ్బంది కుమ్మక్కు
- ఒక్కో అబ్యర్ధి నుంచి రూ.2లక్షల వసూళ్ళు
- రాష్ట్ర వ్యాప్తంగా 35 మంది ఎఈఓలపై చర్యలు
- పేటలో ముగ్గురు డిబార్
- కళాశాలల సిబ్బంది ఐదుగురిపై వేటు
- రూ.30కోట్ల జయశంకర్ యూనివర్సిటీ నిధులకు చెదలు
- ఇంకెన్ని అక్రమాలు జరిగాయోనని యూనివర్సిటీ ఆందోళన
- లోతుగా విచారణ చేపట్టేందుకు విసి ఆదేశం
- అగ్రికల్చర్ కాలేజ్‌ల ప్రతిష్ఠకి నిప్పంటించారు

**అశ్వారావుపేటప్రభాతవార్త :** ఉద్యోగం లేనివాళ్ళు లేక అవస్థలు పడుతుంటే.,అన్నీ దండిగా ఉన్న ప్రబుధ్ధులు బరితెగించి.,చట్టవిరుద్ధంగా నేరానికి పాల్పడి సమాజానికే భారంగా మారిన ఓ అవాంఛనీయ దురాగతాన్ని నేరుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉన్నతాధికారులే "రెడ్ హ్యాండెడ్" గా పట్టుకున్నారు. ఇన్ సర్వీస్ కోటాలో 3వ సంవత్సరం ఎజిబిఎస్సీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీక్ చేయించు కుని దొంగ తనానికి పాల్పడుతూ దొరికిపోయారు. వీళ్ళు మొత్తం 35 మంది అని యూరివర్సీటీ ప్రకటించింది. 2017 సంవత్సరంలో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ అర్హతతో "వ్యవసాయ విస్తరణాధికార్లు" గా వీళ్ళు ఎఈఓ లుగా ఉద్యోగం సంపాదించారు.

కాగా ఈ పోస్టునుంచి "ఎఒ" అంటే అగ్రికల్చర్ ఆఫీసర్‌గా ప్రమోషన్ పొందాలంటే నాలుగేళ్ళ ఎజి బిఎస్సీ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇన్‌సర్వీస్ కోటాకింద వీళ్ళకి కళాశాలల్లో ప్రత్యేక సీట్లు ఉంటాయి. సాధారణ విద్యార్థులు ఈ కోర్స్‌లో సీటు సాధించాలంటే చాలా శ్రమించాలి. అంత తేలిగ్గా రాదు.,కానీ ఈ ఎఈఓ లకు ఇలాటి సదవకాశం ఉంటుంది. అదే క్రమంలో వీరు రాష్ట్రంలోని పలు కళాశాలల్లో 4 సంవత్సరాల కోర్స్ పూర్తి చేయడానికి 3 వ సంవత్సరం పరీక్షలు లీకయిన పేపర్‌తో పూర్తిచేస్తూ చిక్కారు. పూర్వాపరాలిలా ఉన్నాయి

### ఇది పెద్ద కుంభకోణం

కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించడానికి ఇష్టపడక ఇన్‌సర్వీస్ ఎఈఓ



# మీ నమ్మకాన్ని వొమ్ము చేయడం లేదు

**అభివృద్ధి... సంక్షేమంలో ఎక్కడా తగ్గడం లేదు**

**పాలేరు నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త**

రెండేళ్ల క్రితం మీరు ప్రజా ప్రభుత్వం కావాలని నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.. ఆనాడు మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని గుండెల్లో పెట్టుకుని పాలేరు నియోజకవర్గంలో ఎక్కడా తగ్గకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పాలేరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని విద్యానగర్‌లో రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేటలో రూ. కోటి రెండు లక్షల యాభై వేల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, బస్ షెల్టర్,



# మెరుగైన నైపుణ్యాలతోనే యువతకు అవకాశాలు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, జనవరి 10 ప్రభాతవార్త:**

వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకుంటూ పోతేనే యువత తమ భవిష్యత్తును అభివృద్ధి పథంలోకి తీసుకురాగలరని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో లెర్నెన్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ఎంఆర్ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎన్ఏఎఫ్ఎస్ స్కీమ్ ద్వారా అప్రెంటిస్‌షిప్ శిక్షణతో పాటు, రేన్ (మద్రాస్) లిమిటెడ్ సంస్థ ద్వారా సీఎస్సీ మిషన్లపై అప్రెంటిస్‌షిప్, బ్యాచిలర్ / డిప్లొమా ఇన్-వోకేషనల్ కోర్సుల్లో రెండు సంవత్సరాల శిక్షణ కోసం నిర్వహించిన ఓరియెంటేషన్ !! సెలక్షన్ ప్రోగ్రామ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... యువతకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ

# దగాకోర్ వ్యవసాయ విస్తరణాధికార్లు

(మొదటి పేజీ తరువాయి..)

లు ఈవిధంగా పేపర్‌లీక్ ద్వారా గట్టెక్కుతున్న దుర్మార్గాన్ని స్వయంగా వ్యవసాయ యూనివర్సిటీనే పట్టుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అలజడి రేగింది. అసలిదెలా బయటపడిందో చూద్దాం. 17.11.2025 తేదీన జగిత్యాల్ వ్యవసాయ కళాశాల ఎగ్జామ్ సెంటర్లో., ఎం.రమేష్ అనే ఎఈఓ పెథాలజి ఫైనల్ సెమిస్టర్ థియరీ అపియర్ అవుతున్న సందర్భంగా ఈ పేపర్‌లీకేజ్ వ్యవహారం బయటపడింది. సిసి పుటేజ్ ఆధారంగా యూనివర్సిటీ ఉన్నతాధికార్లు తొలుత అనుమానించారు. దీంతో విచారణకు ఆదేశిస్తే విస్తుపోయే కుట్ర బయటపడింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లోనూ చాలా కాలంగా పరీక్షా పత్రాలను అక్కడి సిబ్బంది లీక్ చేస్తున్నారని, ఎక్కడో ఒక సెంటర్ నుంచి ఇది జరిగితే ఈ ఎఈఓ లంతా వాట్సాప్ మెసేజెస్ ద్వారా సర్క్యులేట్ చేసుకుని మోసానికి పాల్పడుతున్నారని, అధికార్లు గుర్తించారు. ఇంకేముంది తెలంగాణా వ్యవసాయ యూనివర్సిటీ ఖంగు తిన్నది. దీంతో చాలా విషయాలు బయటికి వచ్చాయి. మెమో నెంబర్: 1920/ఎసిఎడి/ఎ2/2025 తేది: 09.01.2025 తేదీన అసిస్టెంట్ రిజిస్ట్రార్ పేరిట ఆర్డర్ జారీ అయింది. ఆదిలాబాద్ వ్యవసాయ కళాశాల ఎగ్జామ్‌సెంటర్ లో పరీక్ష రాసిన ఇద్దరు, బిజెఆర్ అగ్రికల్చర్ కాలేజ్ సిరిసిల్ల సెంటర్‌నుంచి ముగ్గురు, జగిత్యాల్ వ్యవసాయ కళాశాలనుంచి 8 మంది, రాజేంద్రనగర్ సెంటర్ నుంచి ముగ్గురు, పాలెం వ్యవసాయ కళాశాల నుంచి ఐదుగురు, వరంగల్ కాలేజ్ నుంచి ఆరుగురు, అశ్వారావుపేట నుంచి ముగ్గురు మొత్తం 30మంది (మిగిలిన ఐదుగురి వివరాలు ఇందులో వెల్లడించలేదు) ఎఈఓ లు ఈవిధంగా దొంగతనంగా పరీక్షలు రాస్తుండగా పట్టుబడగా పై ఆర్డర్ ద్వారా వారిని కాలేజ్ అలానే హాస్టల్ నుంచి వారి అడ్మిషన్ని రద్దు చేయడమే కాకుండా.,ఈ విషయాన్ని వ్యవసాయ శాఖకు యూనివర్సిటీ ఫిర్యాదు చేయడం విశేషం.

### లీక్ చేసే అవకాశం ఎవరికున్నది

ప్రతీ వ్యవసాయ కళాశాలా ఒక పరీక్షా కేంద్రమే. ఐతే క్వశ్చన్ పేపర్లు ఎగ్జామ్ సెంటర్‌కి వచ్చాక వాటిని ముగ్గురు అధికార్లు కలిసి సంయుక్తంగా సీళ్ళు తీస్తారు. డీన్(ఎడి), ఆఫీసర్ ఎకడమిక్ మ్యాటర్స్(ఓఎఎం), అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(ఎఒ), వీళ్ళ సమక్షంలో ప్రశ్నాపత్రాలు బయటికి వస్తాయి. మరి ఇందులో ఎవరు ఈ అక్రమానికి పాల్పడ్డారో.,ఎన్నాళ్ళుగా ఈ దగా సాగుతున్నదో.,అర్ధంకాక యూనివర్సిటీ తలపట్టుకున్నది. కాగా ఏ కళాశాలలో ఎవరు దొంగలో ఇప్పటికే ఓ అవగాహనకు వచ్చినట్లు చెబుతున్నారు అశ్వారావుపేటతో సహా. ఈ క్రమంలోనే జగిత్యాల్ కళాశాలకు చెందిన ఇద్దరు, వరంగల్‌కి చెందిన వారు మరో ఇద్దరు మొత్త నలుగురు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ ఉద్యోగులను ప్రస్తుతానికి సస్పెండ్ చేసినట్లు సమాచారం ఉన్నది. వీళ్ళంతా ఉద్యోగులే కాబట్టి చేతుల్లో పుష్కలంగా డబ్బు ఉంటుంది. అందువల్ల పేపర్ లీక్ ల కోసం లక్షలు వెదజల్లుతున్నట్లు యూనివర్సిటీ ప్రాధమికంగా గుర్తించింది కూడా.

### అశ్వారావుపేట కేంద్రంగా గుట్టురట్టు : పత్రికలతో వైస్ ఛాన్సలర్

తాజా పర్యవసానంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

కొన్ని ప్రైవేటు యూట్యూబ్ ఛానళ్ళలో ఆయన దీనిపై వివరణ ఇచ్చారు. జగిత్యాల్ కేంద్రంగా పరీక్ష రాస్తున్న ఓ అబ్యర్ధి వాడుతున్న వింతయిన పెన్ సిసి కెమేరాలో రికార్డయిందని, దీంతో అనుమానించి తీగని కదిలిస్తే డొంకంతా కదిలిందన్నారు. అశ్వారావుపేట కేంద్రంగా వాట్సాప్ గ్రూప్ ద్వారా మెసేజెస్ పాస్ అయ్యాయని ఇలా రాష్ట్రమంతా ఈ అక్రమం పాకిందన్నారు. ఎఈఓ కి తమ ఉద్యోగ రీత్యా నాలుగేళ్ళలో వచ్చే సంపాదన రూ.40లక్షలు, దీంతోపాటు ఈ నాలుగేళ్ళూ ఎజిబిఎస్సీ కోర్స్‌కోసం యూనివర్సిటీ పెట్టే ఖర్చు రూ.50లక్షలు మొత్తంగా ఒక్కో ఎఈఓ మీద ఇన్‌సర్వీస్ కోటాకింద రూ.కోటి ఖర్చు పెడుతుంటే వీళ్ళు ఈవిధంగా అక్రమాలకు పాల్పడటం క్షమించరాని నేరమని నొచ్చుకున్నారు. వీళ్ళు ఈ మూడవ సంవత్సరమేనా లేక మొదటి, రెండు సంవత్సరాలు కూడా ఇలానే ద్రోహానికి పాల్పడ్డారా, దీంతోపాటు మిగిలిన బ్యాచ్‌ల సంగతిని కూడా తేల్చేస్తామని, అవసరమైతే సైబర్ క్రైం విభాగానికి ఫిర్యాదు చేస్తామని, అసలు వదిలిపెట్టేదే లేదని ఆయన ప్రకటించారు.

# మీ నమ్మకాన్ని వొమ్ము చేయడం లేదు

(మొదటి పేజీ తరువాయి..)

జంక్షన్ అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నడిమితండాలో రూ. 77.10 లక్షలు, గొల్లగూడెంలో రూ. 37.20 లక్షలు, జలగంనగర్‌లో రూ. 29.30 లక్షలు, బారుగూడెంలో రూ. 24.27 లక్షలు, ఆటోనగర్‌లో రూ. 17.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి కష్టాలను పట్టించుకోలేదని, రేషన్ కార్డులు అడిగితే మొహం చాటేశారని మండిపడ్డారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులే ఇవ్వకుండా దగా చేసిన గత పాలకుల తీరును ఎండగడుతూ.. తమ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ కార్డులు అందజేయడమే కాకుండా, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా తెలంగాణలో సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. గతంలో హాస్టళ్లలో పేద పిల్లలకు సరైన తిండి పెట్టలేదని, తమ ప్రభుత్వం వచ్చాక డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం పెంచి పేద విద్యార్థులకు అండగా నిలిచామని వివరించారు. సొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే తమ ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని,

ఈ ప్రక్రియ దఫాలవారీగా నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. పేదవారికి ఎల్లవేళలా అండగా ఉండే విధంగానే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోయే ఎన్నికల్లోనూ ప్రజల దీవెనలు ఇలాగే కొనసాగాలని కోరారు. ఈ కార్యాక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, నాయకులు, బండి జగదీష్, బండి సతీష్, ధరావత్ రాంమ్మూర్తి, మద్ది మల్లారెడ్డి, తమ్మినేని నవీన్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన నైపుణ్యాలతోనే యువతకు అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి..)

నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. నైపుణ్యాలు ఉంటేనే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంపొందించాలనే లక్ష్యంతోనే ఈ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అప్రెంటిస్‌షిప్ శిక్షణలో ఉచిత శిక్షణతో పాటు స్టైపెండ్ సౌకర్యం, 100 శాతం ప్లేస్‌మెంట్ సపోర్ట్ అందిస్తున్నట్లు వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మల్టీ స్కిల్స్ అవసరమని, యువత నిరంతరం నేర్చుకునే దృక్పథాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.

యువత తమ లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో తన చిన్ననాటి అనుభవాలను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. తాను పేద కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగానని తెలిపారు. తన తండ్రి ఐటీఐ చదివారని, కుటుంబంలో పెద్దగా చదువుకున్న వారు ఎవరూ లేరని అన్నారు. తాను ఈ స్థితికి చేరుకోవడానికి ఎన్నో పనులు చేశానని, ఎంతో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నానని గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని, వాటికి భయపడి ఒకేచోట కూర్చుంటే విజయం దక్కదని అన్నారు. కష్టాలను అధిగమించి ఓర్పుతో ముందుకు వెళ్లిన వారే విజయతీరానికి చేరుకుంటారని పేర్కొన్నారు. ఈ అప్రెంటిస్‌షిప్‌లో మంచిగా శిక్షణ తీసుకొని, యువత ఉద్యోగాలను సాధించి జిల్లాకు, తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ సెలక్షన్ ప్రోగ్రామ్‌కు హాజరుకాలేకపోయిన అభ్యర్థుల కోసం జనవరి 21న మరోసారి ట్రైనింగ్ !! సెలక్షన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సెలక్షన్‌లో ఎంపిక కాలేకపోయినా అభ్యర్థులు నిరాశ చెందకుండా, మరింతగా ప్రిపేర్ అయి భవిష్యత్తులో ఇంకా మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి మొత్తం 107 మంది యువకులు హాజరుకాగా, వీరిలో 92 మంది తమ వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. నమోదు చేసుకున్న అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించి, వారిలో 57 మందిని వివిధ ప్రతిష్ఠాత్మక పరిశ్రమలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఇందులో ఎంఆర్ఎఫ్ కంపెనీకి 39 మంది, రానే (మద్రాసు ) లిమిటెడ్ కంపెనీకి 14 మంది,టైచి కంపెనీకి 4 మంది యువకులు ఎంపికయ్యారని తెలిపారు.ఎంఆర్ఎఫ్ కంపెనీలో శిక్షణ కాలంలో మొదటి సంవత్సరంలో నెలకు రూ.17,500, రెండో సంవత్సరంలో రూ.18,500, మూడో సంవత్సరంలో రూ.19,500 స్టైపెండ్ అందజేయబడుతుందని తెలిపారు.

ఇందులో వసతి సౌకర్యం కోసం రూ.1,000, క్యాంటీన్ సదుపాయం కోసం రూ.350, బస్ సౌకర్యం కోసం రూ.500గా మొత్తం రూ.1,850 మినహాయించి మిగిలిన మొత్తాన్ని స్టైపెండ్ రూపంలో యువతకు చెల్లించబడుతుందని వివరించారు.

రానే (మద్రాస్) కంపెనీ శిక్షణ కాలంలో మొదటి సంవత్సరంలో నెలకు రూ.15,200, రెండో సంవత్సరంలో రూ.16,200 స్టైపెండ్ అందజేస్తారని, శిక్షణ పూర్తయిన అనంతరం ఎంపికైన యువతకు ప్రారంభ జీతంగా నెలకు రూ.22,000 చెల్లించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ కంపెనీ సూపర్‌వైజర్ అమృత్ రాజు, రానే మద్రాస్ కంపెనీ నుండి రిక్రూట్‌మెంట్ –

అసిస్టెంట్ మేనేజర్ బిస్వజిట్ ఖుంటియా, ఎస్ఈఆర్పి నుండి బి.నీలయ్య, ఏపిఎం లు ఎల్.వెంకయ్య, జి. ప్రసాద్ రెడ్డి, ఏ. నాగేశ్వర రావు, ఈ.డి.యం కలెక్టరేట్ టెక్నికల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# చైనా మంజాను వాడొద్దని చెప్పండి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త :**




యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడండి చైనామాంజను వాడొద్దని చెప్పండి అనే నినాదం ద్వారా ప్లాస్టిక్ ఏరువేత కార్యక్రమాన్ని నిర్వహించారు. కేయూ పాలగమండలి సభ్యురాలు డాక్టర్ అనితరెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాధిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న తీవ్ర నష్టాలను వివరించారు. పండుగల కాలంలో ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతున్న చైనీస్ మంజా వినియోగానికి "నో" చెప్పాలని, మంజా వల్ల మనుషులకు, పక్షులకు, జంతువులకు జరుగుతున్న ప్రమాదాలను వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. సురక్షితమైన, పర్యావరణ హితమైన సంప్రదాయ మంజాను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైవి.గణేష్ పురుషోత్తం శ్రవణ్ కుమార్ నరేష్ బిక్షపతి శ్యాంసుందర్ శర్మ జైశీలా, మరియం, అనిల్ తదితరులు చురుకుగా పాల్గొని పెద్ద ఎత్తున ప్లాస్టిక్‌ను సేకరించడంతో పాటు, "సే నో టు చైనీస్ మంజా" అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# నిధులు కేటాయించిన నాయిని రాజేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభివృద్ధి నిధులు 50లక్షల రూపాయలు రోడ్డు మరమ్మత్తు కేటాయించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే న్యాయం రాజేందర్ రెడ్డికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగాధిపతి ఫ్లయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అజ్మీరా రమేష్, అధ్యాపకులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంక్రాంతి సెలవుల్లో దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

రానున్న సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వాటిని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగు వారికి, గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో పాటు, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందుగానే తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. సంక్రాంతి సెలవుల సమయంలో దొంగతనాలతో పాటు చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలోకి చొరబడి నేరాలకు పాల్పడే ప్రయత్నాలను అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గతంలో నేరాలు నమోదైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో సరైన వీధి లైటింగ్ ఉండేలా ప్రజలు చూసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు ఉన్న వారు అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఇళ్ల చుట్టూ తిరుగుతూ సమాచారం సేకరిస్తున్నట్లు అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే పండుగల సమయంలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు వాహనాలకు తాళాలు సరిగా వేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## బాల భారతి విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

### సాంస్కృతీ సాంప్రదాయాలను కాపాడాలని సర్పంచ్ విజ్ఞప్తి

*తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త*

సంస్కృతీ సాంప్రదాయాలు కనుమరుగవుతున్న తరుణంలో బాల భారతి విద్యాలయంలో సంక్రాంతి ముందస్తు వేడుకలు నిర్వహించడం అభినందనీయం అని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో





నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎడ్ల బండి, కోడి పుంజులు ఒకప్పటి పల్లె వాతావరణంలో గృహాలు అందంగా అలంకరించడం, హరిదాసు వేషధారణలో పిల్లలు నృత్యాలతో పాటు బొమ్మలు తయారు చేయగా ఎంఈఓ దామోదర ప్రసాద్ మరో ఏడాదిలో పదవీ విరమణ చేయనుండగా ఓ విద్యార్థి లాగా గాలిపటాన్ని ఎగరేయడం చిన్నారులకు భోగి పండ్లు వేసే కార్యక్రమాలకు సర్పంచ్‌తో కలిసి పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది. విచిత్రమేమిటంటే పక్కనే పాఠశాలలో విద్యాబోధన జరుగుతుండగా మరో వైపు కార్యక్రమాలు నిర్వహించడం ఆసక్తిని రేకెత్తించింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సాంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకున్నప్పుడే మనం భావితరాలకు వాటి విశిష్టతను గుర్తు చేసినట్లవుతుందని ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల యాజమాన్యం కూడా ఇటీవల గెలిచిన పాలకవర్గాన్ని సన్మానించింది. ఈ సందర్భంగా భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, బిల్లుపాడు హెచ్ఎం ఎం. సరోజిని పాల్గొన్నారు.

## అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం

*తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త*

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపి సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని మల్లారం గ్రామంలో లయన్స్ క్లబ్ జట్సి బెల్లంకొండ ఆంజనేయులు శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్మికులతో పాటు పేదలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్, తల్లాడ ఉప సర్పంచ్‌లు కర్నాటి లక్ష్మారెడ్డి, యశోద, బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ పేదలకు తమ వంతు కర్తవ్యంగా లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ ఏపి సింగ్ పేరున అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అయినాల రామలింగేశ్వరరావు, తోట శ్రీను, తోట మురళి, వెంకట నారాయణరెడ్డి, మేడి సీతారాములు, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.




## పాటి భూషమ్మ మృతి తీరని లోటు

### ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళులర్పించిన మేకల మల్లి బాబు యాదవ్

*కామేపల్లి,జనవరి 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రా మానికి చెందిన దివంగత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటి లక్ష్మీ నారాయణ సతీమణి పాటి భూషమ్మ (80) అనారో గ్యంతో శనివారం మృతి చెందడంతో ఆమె మృతదేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల



మల్లిబాబు యాదవ్,సర్పంచ్ ధారావత్ అనురాధ,ఉప సర్పం చ్ మేకల మల్లికార్జున్,సొసైటీ మాజీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు,జిల్లా నాయకులు షేక్ ఫత్తే మహమ్మ ద్ ఘనంగా అర్పించారు.ఆమె మృతదే హంపై కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పిం చారు.వారి కుమారులు పాటి భాస్కర్, పార్టీ మల్లయ్యను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వారి కుటుంబం ఎనలేని విధంగా కృషి చేశారని వారు లేని లోటు తీర్చలేనిదన్నా రు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య,సీని యర్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వ ర్లు,నాగండ్ల జగ్గయ్య,బానోత్ నరసింహ నాయక్,శీలం పుల్లయ్య,కొమ్మినేని శ్రీను,దొడ్ల వేణు,మేకల మల్లికార్జునరావు,బ త్తుల ఉపేందర్ పాల్గొన్నారు.

## రేడేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బోడ చిన్న నాయక్ ఎన్నిక

*కామేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బోడ చిన్న నాయక్ ఎన్నికయ్యారు.శనివారం కాంగ్రెస్ పార్టీ నాయ కులు,కార్యకర్తలు సమావేశమై నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. చిన్న నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింది.ఈ ఎన్నిక కార్యక్రమంలో మాజీసర్పంచులు బానోతు మంగమ్మ,బా నోత్ లక్ష్మి ,బోడ రాంజీ,ధరావత్ రాంజీ, పార్టీ సీనియర్ నాయకులు బోడ రాజేష్ నాయక్,మాజీ సొసైటీ డైరెక్టర్ బట్టు నాగేశ్వరరావు, బట్టు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయ కులు బానోత్ రాములు,లావుడియా వీరన్న,భూక్య ధర్మ, భట్టు కిషన్,భూక్య నందలాల్,లకవత్ రాము,బానోత్ వాసు, గూగులోత్ బావ్ సింగ్,భట్టు పెంట్య,



భట్టు రమేష్,భట్టు రవి,బానోత్ మహేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకు లు పాల్గొని చిన్న నాయక్ ను అభినందించారు.అనంతరం చిన్ననాయక్ మాట్లాడు తూ పార్టీ బలోపేతం కొరకు,గ్రామ ప్రజ ల సమస్యల పరిష్కారం కొరకై ఎల్లప్పు డూ అందుబాటులో ఉండి పనిచేస్తానని తెలిపారు.గ్రామ నాయకులను,యువకు లను ముందుండి నడిపిస్తానని స్పష్టం చేశారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహ కరించాలని కోరారు.

## భారీగా రేషన్ బియ్యం పట్టివేత

*టేకులపల్లి జనవరి 10 ప్రభాతవార్త :*

టేకులపల్లి మండలం లోని దాసుతండా పంచాయితీ మంగళతండా సమీపంలో పాయం గుంపు ఓ ఇంట్లో 200 క్వింటాల అక్రమ రేషన్ బి య్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ ,సివిల్ సప్లై ఆధ్వర్యంలో శనివారం పట్టు కున్నారు. మండలంలోని మంగళ తండా గ్రామంలో పాయం గుంపు ఓ ఇంట్లో 200 క్వింటాల, 400 బస్తాల అక్రమ రేషన్ బియ్యం పట్టుకు న్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఏఎస్ఐ జి. వెంకటకృష్ణ ,సివిల్ సప్లై ఆర్ఐ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. బియ్యం ఎవరిది ఏంటనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






## నాటు సారాయి రవాణా చేస్తున్న మహిళ అరెస్ట్

### 10 లీటర్ల నాటు సారాయి, స్కూటీని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

*నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*

అక్రమంగా నాటు సారాయి తయారు చేసి రవాణా చేస్తున్న శంకరగిరి తండాకు చెందిన ధారావత్ పార్వతి అనే మహిళను శనివారం నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీసులు అదుపులో తీసుకొని అరెస్ట్ చేశారు. నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది



నేలకొండపల్లి వద్ద రూట్ వాచ్‌నిర్వహిస్తుండగా స్కూటీపై వెళ్తున్న శంకరగిరి తండా కు చెందిన ధారావత్ పార్వతి అనుమానాస్పద స్థితిలో కనిపించడంతో ఆమెని వారు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. సదరు మహిళ పార్వతి వద్ద 10 లీటర్ల నాటు సారాయి ఉండటాన్ని వారు గుర్తించారు. అక్రమంగా రవాణా చేస్తున్న 10 లీటర్ల నాటు సారాయిని, స్కూటీని, మొబైల్ ఫోన్ ను వారు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ నాటు సారాయి తయారీకి బెల్లం సరఫరా చేస్తున్న సూర్యాపేట జిల్లా, మోతె కు చెందిన శ్రీరంగం వెంకటరమణ పరారీ లో ఉన్నట్లు వారు చెప్పారు. ఇరువురిపై కేసును నమోదు చేసినట్టు వారు చెప్పారు. దీని విలువ విలువ రూ.60 వేలు ఉంటుందని అంచనా. ఈ దాడులలో స్థానిక ఎక్సైజ్ ఎస్సై లత, సిబ్బంది శ్రీనివాస్, సంపూర్ణ, బలరాం, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మహిళ దారుణ హత్య.

*ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.*

ఖమ్మం నగరంలోని వన్ టౌన్ పరిధిలో బ్రాహ్మణ బజార్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ప్రమీల అనే మహిళ ను ఓ వ్యక్తి కత్తితో దారుణంగా పొడిచి అక్కడి నుంచి పరారీ అయ్యాడు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఖమ్మం వన్ టౌన్ సిఐ కరుణాకర్ సిబ్బందితో అక్కడికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల కారణాలను పోలీసులు విశ్లేషణ చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మహిళా మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి ఖమ్మం వన్ టౌన్ పోలీసులు హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## దినకర్ కుటుంబానికి వితరణగా బియ్యం అందజేసిన ధారావత్ సురేష్ నాయక్, మోహన్ నాయక్

*కామేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన తురక దినకర్ దశ దిన కర్మ కు బీజేపీ యువ నాయకులు దారావత్ సురేష్ నాయక్,మోహన్ నా యక్ మానవతా దృక్పథంతో 50 కేజీ ల బియ్యం ను వారి కుటుంబ సభ్యులకుశనివారం వితరణగా అందజేశారు.దినక రన్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్య క్తం చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర బిజె పి నాయకులు భూక్యా శ్రీను నాయక్,మం డల నాయకులు గోగుల నరసింహారావు, నారయ్య,కొమ్మినేని వెంకటేశ్వర్లు,కన్నేటి రామయ్య,సూర శ్రీను,బునిగర్ల వెంకటేశ్వ ర్లు, యువకులు పాల్గొ న్నారు.



# పురుషోత్తపట్నంలో రాముల వారి విలాసోత్సవం

**- స్వామివారి సేవలో తరించిన హరిచంద్ర నాయక్**

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ స్వామి వారి విలాసోత్సవం విలీన గ్రామమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పురుషోత్తపట్నం గ్రామంలో శ్రీ గోకులరామం లో ఘనంగా జరిగింది. శ్రీ స్వామి వారి విలాసోత్సవం కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచిపూడి, కథాకేళి, భరతనాట్యం , వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరింప చేశాయి. అనంతరం భక్తులందరూ కూడా స్వామివారిని దర్శించుకొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ విలాసోత్సవ సేవను పట్టణ ప్రముఖుడు హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాములవారికి ఈ సేవ చేసుకునే భాగ్యం నాకు దక్కడం నా అదృష్టం గా భావిస్తున్నానని, గత ఆరు సంవత్సరాల నుండి కూడా స్వామి వారి విలాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తులు ఎక్కువమంది



వచ్చి స్వామివారిని దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులు అవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట రామిరెడ్డి,బుద్ధ ఆదినారాయణ, తాళ్లూరి చిట్టిబాబు,వల్లభనేని చందు,చావ లక్ష్మీ మ్నారాయణ, జక్కం ప్రసాద్, సోమశేఖర్, పూనెం కృష్ణ, భీమవరపు వెంకటరెడ్డి, కుందూరు రామిరెడ్డి, మూర్తల రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, రేపాక రాంబాబు, తిప్పన సిద్ధులు, ప్రబోధ్ కుమార్, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ జయభారతి, మరియు పురుషోత్తపట్నం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొత్తి కోయలకు నిత్యవసరాలు పంపిణీ

చర్ల, ప్రభాతవార్త :

సేవ చేయడమే తమ మార్గమని కొత్తగూడెం నారీ శక్తి సేవా సంఘం అధ్యక్షురాలు పద్మ పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఛత్తీస్గడ్ సరిహద్దుల్లోని చర్ల మండలం కీ రామచంద్రపురం గ్రామంలో ఆదివాసీలకు శనివారం రూ .20వేల విలువైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో తమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. జీవితంలో సేవ చేయడం ద్వారానే సార్ధకత చేకూరుతుందన్నారు. తమ సంఘంలో 600 ల మంది మహిళలే గ్రూపుగా ఏర్పడి సమాజ సేవ కోసం పునరాంకితంగా



పనిచేస్తున్నామన్నారు. వికాస తరంగిణి అధ్యక్షులు గుంజి పురుషోత్తం, లత ,మంజు, మాధవి, మడకం చందు, ప్రశాంత్, మణికంఠ, లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామానికి చెందిన యనగంటి శివకుమార్ (30) అనే యువకుడు చెట్టుకు ఉరివేసుకొని శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు మృతి చెందిన యువకుడు శివకుమార్ ఈనెల 7వ తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతక సాగారు ఈ క్రమంలో దుమ్ముగూడెం గోదావరి ఒడ్డున మినీ హైడల్ ప్రాజెక్టుకు సమీపంలో ఒక చెట్టుకు ఉరివేసుకొని కనిపించాడు మద్యం మత్తులో ఉరివేసుకున్నట్లు స్థానికులు భావిస్తున్నారు మృతుని తండ్రి చంద్రం ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్ఐ గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సర్పంచ్‌కి ఘన సన్మానం

**సారపాక, ప్రభాతవార్త:** సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో గెలిచిన సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్ ని ఐటీసీ వెల్ఫేర్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పెరుగు నాగేశ్వరరావు మోనిక దంపతులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 13 వ వార్డు సభ్యులు మూలనవ్య, అశోక రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, రాజు, కోటి రెడ్డి, సుమతి రెడ్డి,మల్లేష్ రెడ్డి, మాధవి, అశోక చారి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## న్యూ సెంచరీలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

**- రంగవల్లికలతో అలరించిన విద్యార్థినిలు**

**- ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీలకు బహుమతులు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని న్యూ సెంచరీ హై స్కూల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు శుక్రవారం పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ ఆశిక్ లైక్ ఆధ్వర్యంలో సంక్రాంతి శోభ ఉట్టిపడేలా కొబ్బరి ఆకులతో చెరుకుగడలతో సుందరంగా అలంకరించారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు లో భాగంగా సంక్రాంతి కి ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అదే ముగ్గులు పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు గ్రూపులుగా రంగురంగుల రంగవల్లికలతో అలంకరించారు .గొబ్బెమ్మలతో, కుండమీద పాలమీగడ పొంగు చెరుకు గడల తో గాలిపటాలతో అందంగా అలంకరించారు. ముగ్గుల పోటీల లో పోటాపోటీగా పాల్గొన్న విద్యార్థినీలకు ప్రత్యేక బహుమతులు అందించారు. వి విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు,



విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ టి ఎఫ్ జిల్లా కార్యదర్శిగా బొడ్డు నాగేశ్వరరావు

దుమ్ముగూడెం. ప్రభాతవార్త:

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిగా దుమ్ముగూడెం మండలం లక్ష్మీ మ్నగరం ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బొడ్డు నాగేశ్వరరావును శనివారం ఆ సంఘం ఎన్నుకుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఎస్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయినంపూడి జపాన్ రావు అధ్యక్షతన



జరిగిన ఒక కార్యక్రమంలో బొడ్డు నాగేశ్వరరావును జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ మ్నరస్ గౌడ్ పలువురు ఎస్ టి ఎఫ్ టీజీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నిజాలు నిర్భయంగా రాసే పత్రిక వార్త

**- తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పట్టణ వైద్యులు**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



ఇప్పుడున్న సమాజంలో వాస్తవికతమైన అంశాలపై నిజనిజాలను నెగ్గు తేల్చడంలో వార్త పత్రిక ది అగ్రస్థానం అని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పట్టణంలోని ప్రముఖ వైద్యులు డా. బి. వి. సీతారామరాజు, డా. పిన్నింటి రాజశేఖర్ లు అన్నారు. శనివారం 2026 వార్త దినపత్రిక క్యాలెండర్ ను వార్త భద్రాచలం టౌన్ రిపోర్టర్ శ్రీశ్రీ, క్రైమ్ రిపోర్టర్ లక్ష్మీనరసింహనాయుడు ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త దినపత్రికలో సమాజ హితం కోరే కథనాలు ప్రచురణ కావటం ఎంతో అభినందనీయమన్నారు. సమాజ ఆధునికతకు అనుగుణంగా వార్త కొత్త పుంతలు తొక్కుతూ నిజాలను నిర్భయంగా రాసి సమాజాభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలన్నారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే వారధిగా పని చేయాలన్నారు. నూతన సంవత్సరం ప్రజల మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



## బెల్టుషాపులపై దాడులు చేశాం.. ఏం దొరకలేదు

- ఎటువంటి మద్యం దొరకలేదు

- భద్రాచలం ఎక్సైజు సీఐ

**భద్రాచలంక్రైమ్, ప్రభాతవార్త :** భద్రాచలంలో విచ్చలవిడిగా వెలుస్తున్న బెల్టుషాపులపై నియంత్రణ లేకపోవడంతో పట్టణంలో హత్యలు, హత్యాయత్నాలు, కాలనీల్లో గొడవలు ఇటీవల కాలంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. అలాగే స్థానిక ఎక్సైజు అధికారులు సైతం బెల్టుషాపుల విషయం తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తుండటంతో బెల్టుషాపుల దందా కోట్ల రూపాయలకు పడగలెత్తుతోంది. ప్రతి వీధిలో మందుల దుకాణం ఉండకపోయినా మందు దుకాణం మాత్రం ఉంటోంది. తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలను వైన్ షాపులను తలదన్నే విధంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో బెల్టుషాపులపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు రావడంతో శనివారం స్థానిక ఎక్సైజు అధికారులు కొన్ని బెల్టు దుకాణాలపై నామమాత్రపు దాడులు నిర్వహించారు. కాగా సమాచారం అందుకున్న కొందరు మాత్రం దుకాణాలను మూసివేసి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా భద్రాచలం ఎక్సైజు సీఐని దాడుల విషయంపై ప్రభాతవార్త వివరణ కోరగా ఎటువంటి మద్యం లభించలేదు.. ఏమి పట్టుకోలేదని సమాధానం ఇచ్చారు.



## బిట్స్ పిలాని యంగ్ అలుమ్ని అచీవర్స్ అవార్డు అందుకున్న కలెక్టర్

– హైదరాబాద్ బీట్స్ పిలాని గ్లోబల్ సమ్మిట్‌లో అలుమ్ని అచీవర్స్ అవార్డును జిల్లా కలెక్టర్‌కు ప్రధానం చేసిన మంత్రి శ్రీధర్ బాబు

**ఖమ్మం, జనవరి 10, ప్రభాతవార్త:**

ప్రపంచ స్థాయి విద్యా సంస్థ బిట్స్ పిలాని అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్స్ 2026 ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందుకున్నారు. శనివారం హైదరాబాద్ క్యాంపస్ బిట్స్ పిలాన్ ఇన్స్టిట్యూట్ నందు జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్ 2026 (త్రితితి) ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర సమాచార, సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా అందుకున్నారు. యువ వయసులోనే పరిపాలనా రంగంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ, ప్రజాసేవలో నూతన ఆలోచనలతో కూడిన పాలన అందిస్తున్నందుకు గాను



ఈ అరుదైన గౌరవానికి ఆయనను ఎంపిక చేసినట్లు బిట్స్ పిలాని అలుమ్ని రిలేషన్స్ కమిటి అధికారికంగా ప్రకటించింది. దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బిట్స్ పిలాని ప్రతి సంవత్సరం అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా కొద్ది మంది అలుమ్నీలకే ఈ అవార్డును ప్రదానం చేస్తుంది. విద్యాభ్యాసం పూర్తయ్యాక తక్కువ కాలంలోనే తమ రంగాల్లో విశేష విజయాలు సాధించి, సంస్థకు గర్వకారణంగా నిలిచిన అలుమ్నీలను గుర్తించి ఈ అవార్డును బిట్స్ పిలాని వారు అందిస్తున్నారు.

## 20న కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో నిరసనలు

**- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరు మార్పుపై ఆందోళనలు**

**- అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం జనవరి 10, ప్రభాతవార్త:**

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, గ్రామీణ నిరుపేదలకు ఉపాధి లేకుండా కుట్ర చేస్తున్నారని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్పు చేస్తూ మోడీ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకించాలని గ్రామ గ్రామీణ నిరసనలు తెలియజేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం కాంగ్రెస్ పార్టీ సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా ఎంజిఎన్ఆర్ఈజీఏ బచావో సంగ్రామ్ పేరిట పెద్ద ఎత్తున ప్రజలకు తెలియజేయాలని , 2005లో యు పి ఏ ప్రభుత్వం చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం హక్కుల ఆదారిత చట్టం, ఇది ప్రతి గ్రామీణ కుటుంబానికి వేతన ఉపాధిని డిమాండ్ చేసి చట్టపరమైన హక్కును హామీ ఇస్తుందని, డిమాండ్ వచ్చిన 15 రోజుల్లోపు రాష్ట్రం ఉపాధిని అందించటానికి చట్టబద్ధంగా కట్టుబడి ఉంటుందని, లేకపోతే నిరుద్యోగ భృతి చెల్లించబడుతుందని తెలిపారు. జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల ఆదేశానుసారం టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఏ ఐ సి సి సెక్రటరీ పెరుమాళ్ విశ్వనాథన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప



ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు ఈనెల 20న ప్రతి గ్రామంలో ఆందోళన కార్యక్రమాలు ప్రజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈనెల 20 వ తేదీ నుండి విడతల వారీగా, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల కేంద్రాలలో ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి తద్వారా ఉపాధి హామీ పథకం అమలుకు కార్యాచరణ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సోనియా గాంధీ అధ్యక్షతన గతంలో యు పి ఏ ప్రభుత్వంలో రూపకల్పన చేసిన చట్టం గురించి వివరించి ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ముమ్మాటికి గ్రామీణ ఉపాధి హామీ కార్మిక వ్యతిరేక చట్టంగా మార్చిందని అన్నారు. నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం సాధించి పెట్టిన మహాత్మా గాంధీ పేరును తొలగించటం, గతంలో ఉపాధి హామీ పథకం 90 శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తూ ఉండేదని ఇప్పుడు 60 శాతం మాత్రమే భరిస్తూ 40 రాష్ట్రాలపై మోపడం, అలాగే పథకం యొక్క రూపురేఖలు మార్చినారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, నగర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతమైన పశు వైద్య శిబిరం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** పశువైద్య, పశుసంవర్ధక శాఖ, డి ఎల్ డి ఏ, వైరా వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఇరవెండి గ్ర్రామలో పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గొర్రెలకి బొబ్బరోగం నివారణ టీకాలు వేశారు. ఈ శిబిరానికి సర్పంచ్ గుండి బాబురావు, ఉప సర్పంచ్ మహంకాళి రామారావు విచ్చేసి రైతులందరూ ఈ పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొత్తం 45 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. 520 గొర్రెలకు నట్టల నివారణ మందు, బొబ్బ రోగం నివారణ టీకాలు పలు రకాల వ్యాధులకు చికిత్స చేయడం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ ద్వారా కేవలం ఆడ దూడలు మాత్రమే పుడతాయని తెలిపారు. కృత్రిమ గర్భధారణ తో ఎటువంటి అపోహాలు తావు లేకుండా చూసుకోవాలని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకన్న బాబు, గోపాలమిత్రలు తాతిరెడ్డి గోవిందరెడ్డి, నాగరాజు, నాగేశ్వరరావు, గ్రామ రైతులు దాసరి నాగన్న, తాళ్లూరి పార్ధు, రొట్టెల శ్రీను, గ్రామ పెద్దలు తాళ్లూరి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చైనీస్ మాంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మనుషులు పక్షులు ఇతర జీవాలకు ప్రాణాంతకంగా మారిన చైనా మాంజా లు నైలాన్ సింథటిక్ దారాలతో తయారుచేసిన గాలిపటాలు విక్రయిస్తే కఠిన చర్యలు చేపడతామని దుమ్ముగూడెం పోలీసులు గాలిపటాల అమ్మకం దుకాణదారులను హెచ్చరించారు ఈ మేరకు శనివారం ఎస్సై కిన్నెర రాజశేఖర్ తన సిబ్బందితో కలిసి లక్ష్మీ నగరం గ్రామంలో గాలిపటాల అమ్మకందారుల దుకాణాలను తనిఖీ నిర్వహించారు సంక్రాంతి పండుగకు గాలిపటాలు ఎగరవేయడం సాంప్రదాయకమని కానీ చైనా మాంజాల వల్ల మనుషులు జీవాలు ప్రాణాలు కోల్పోతున్న తరుణంలో చైనా మాంజాలను అమ్మితే చర్యలు చేపడతామని దుకాణదారులను ఆయన హెచ్చరించారు ఈ సందర్భంగా పలు దుకాణాలను తనిఖీ చేసి దుకాణదారులకు సూచనలు చేశారు గాలిపటాలకు సాధారణ దారాలను వినియోగించాలని ఆయన





సూచించారు సాధారణ దారాలతో తయారుచేసిన మాంజాలతో సురక్షితంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని




నారాయణరావుపేట గ్రామపంచాయతీ నూతన భవనాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం ప్రారంభించారు నూతన సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ తో కలిసి ఆయన పంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గ్రామపంచాయతీ లోనున్న ప్రజలు కార్యాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో గ్రామ పంచాయతీకి నూతన భవనాన్ని నిర్మించుకోవడం సంతోషదాయకమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్ ఏ ఈ శ్రీరామ్ ఉపసర్పంచ్ నూప రాధా పలువురు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని



పర్ణశాల గ్రామపంచాయతీలో సర్పంచ్ వాగే ఖాదర్ బాబు చేతులమీదుగా ఇందిరమ్మ చీరలను శనివారం పంపిణీ చేశారు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అందిస్తున్న ఈ పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తెల్లం హరికృష్ణ పలువురు వార్డు సభ్యులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**- విజేతలకు బహుమతులు ప్రధానం**

**కల్లూరు, జనవరి 10, ప్రభాతవార్త :**

కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి ,కల్లూరు పలు ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతిభ ,తెలంగాణ గ్రామర్ స్కూల్ ,సెంచరీ స్కూల్, విజ్ఞాన్ విద్యానికేతన్, బాలాజీ స్కూల్ , సెయింట్ మైకల్, తదితర పాఠశాలలో సుందరంగా ముగ్గులను దిద్ది వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు సంక్రాంతిని ప్రతిభంబించే భోగి మంటలు, భోగి పళ్ళు, గొబ్బెమ్మలు, హరిదాసులు, రంగవల్లులు, సోది అమ్మ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణలుగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి ఆయా పాఠశాలల యాజమాన్యాలు ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్ ,విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఇస్మాయిల్, బాలాజీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలాజీ ,తెలంగాణ గ్రామర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పలు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ముందస్తుగా విద్యార్థిని విద్యార్థులు ఘనంగా జరుపుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# సురక్షితంగా సంక్రాంతి జరుపుకోండి

– కరెంట్ లైన్లకు దూరంగా... పతంగులు ఎగురువేయండి...

– భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్, సూపెరింటెండింగ్ ఇంజనీర్ మహేందర్

**కొత్తగూడెం, జనవరి 10 ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం ఒక సంప్రదాయమని, అయితే ఈ వేడుకల్లో విద్యుత్ పరికరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహెందర్ తెలిపారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో పతంగులు ఎగురవేయడం వల్ల ప్రాణాపాయంతో పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. సంక్రాంతి సెలవులు 10 నుంచి 16 వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వినియోగదారులు, చిన్నారులు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు చెప్పారు:1. గాలిపటాలను కేవలం ఖాళీ ప్రదేశాల్లో, మైదానాల్లో మాత్రమే ఎగురవేయండి. విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల వద్ద పతంగులు ఎగురవేయడం అత్యంత ప్రమాదకరం. 2. పక్షులకు మరియు మనుషులకు హాని చేసే, విద్యుత్ వాహకత కలిగిన ఖచైనా మాంజాఖను అస్సలు వాడకండి. ఇది తెగకపోవడమే కాకుండా లైన్లు బ్రేక్ డౌన్ అవ్వడానికి కారణమవుతుంది. 3. గాలిపటం విద్యుత్ తీగలకు చిక్కుకుంటే, దానిని కర్రలతో లేదా ఇనుప పైపులతో తొలగించే ప్రయత్నం అస్సలు చేయవద్దు. దానిని లాగడం వల్ల తీగలు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంది. 4. ప్రహరీ గోడలు లేని మేడలపై లేదా బాల్కనీల నుండి పతంగులు ఎగురవేయడం వల్ల కింద పడే ప్రమాదం ఉంది. కావున మేడలపై ఎట్టి పరిస్థితుల్లో ఎగరవేయకుడని అన్నారు. డాబాల కు సమాంతరంగా విద్యుత్ లైన్ లు ఉండే అవకాశం ఉంటుంది కనుక డాబాల పైకి వెళ్లి ఎట్టి పరిస్థితుల్లో ఎగరవేయకుడని ప్రమాదకరం అన్నారు. 5. పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పుడు పెద్దలు పర్యవేక్షించాలి. తెగిపడిన విద్యుత్ వైర్లను తాకకుండా పిల్లలను నియంత్రించాలి. 6. ఒకవేళ విద్యుత్ వైర్లపై పతంగులు/మాంజాలు చిక్కుకున్నా లేదా విద్యుత్ వైర్లు తెగి కింద పడినా, వాటిని తాకకుండా వెంటనే ఈ క్రింది టోల్ ఫ్రీ నంబర్ సంప్రదించండి: 1912 లేదా మీ సమీప విద్యుత్ కార్యాలయానికి సమాచారం అందించండి. వినియోగదారుల శ్రేయస్సు కోసమే విద్యుత్ శాఖ నిరంతరం పనిచేస్తోంది. విద్యుత్ నిబంధనలు పాటించి పండుగను ఆనందంగా జరుపుకోండని ఈ సందర్భంగా వివరించారు.




# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం: సర్పంచ్ రుక్మిణి

– గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించిన సర్పంచ్

చంద్రుగొండ ప్రభాతవార్త జనవరి 10:



పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలకు సంపూర్ణం ఆరోగ్యం లభిస్తుందని చంద్రుగొండ గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి అన్నారు. శనివారం చంద్రుగొండ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులతో సర్పంచు రుక్మిణి బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామాల్లో పరిశుభ్రత ఏర్పడినప్పుడే గ్రామంలో అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు అందులో భాగంగానే గ్రామంలో ముందుగా పారిశుద్ధ్య పనులు నిర్వహించి బ్లీచింగ్ పౌడర్ ను చల్లించడం జరిగిందన్నారు. అలాగే కోతులు బెడద నుంచి ఉపశమనం పొందేందుకు ఏర్పాటు చేసిన బోనుల ద్వారా సుమారు 80 కోతులను పట్టుకోవడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా తమ పాలకు వర్గం పనిచేస్తుందన్నారు. ప్రజలు కూడా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్, వార్డు సభ్యులు బుంగ శ్రీను, పవన్ సాయి, గ్రామ పెద్దలు పెద్దిన్ని వేణు, పాల్గొన్నారు.

# గిరిజన లంబాడి సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

– గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు

– చంద్రుగొండలో సర్పంచ్ ఉపసర్పంచ్‌లకు ఆహ్వానించిన సంఘం నాయకులు

చంద్రుగొండ ప్రభాతవార్త జనవరి 10:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతనంగా గెలుపొందిన గిరిజన లంబాడి సర్పంచ్, ఉపసర్పంచ్, లకు ఈనెల 12వ తేదీన సోమవారం జిల్లా కేంద్రంలో సన్మాన మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ( జేఏసీ) సభ్యులు తెలిపారు. శనివారం మండల పరిధిలోని నూతనంగా ఎన్నికైన లంబాడి సర్పంచ్ ఉప సర్పంచ్లను ఆ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మాన మహోత్సవం, అభినందన సభ, కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి సమితి ( నంగరా భేరి) రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, మాట్లాడుతూ.... ఈనెల 12వ తేదీన కొత్తగూడెం క్లబ్లో ఉదయం 11 గంటలకు జిల్లాలో గెలుపొందిన లంబాడి సర్పంచ్, ఉప సర్పంచ్లకు సన్మాన కార్యక్రమంతో పాటు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అలాగే తండాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, తండాల అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఎస్టి ల రిజర్వేషన్ ను, కేంద్ర ప్రభుత్వం 7.5 శాతం ను, పెరిగిన జనాభా ఆధారంగా 14 శాతనికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్టి లంబాడి గోర్ బోలి బాషను అధికారికంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. ఈ అంశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధికార ప్రతినిధులు ఇస్లావత్ వీరన్న నాయక్, కో చైర్మన్ గుగులోతు శ్రీనివాస్ నాయక్.( గడ్డం శ్రీను ), బానోత్ సేవ్యా నాయక్, తేజవత్ హరి నాయక్, గూగులోతు హరిలాల్, భూక్య సరిత సుధాకర్, మాలోత్ లక్ష్మ, భూక్య రాందాస్, బాబులాల్, లంబాడి ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# క్యాలెండర్ను ఆవిష్కరించిన డాక్టర్ కోరా శ్రీ యాదవ్

పాల్వంచ టౌన్ జనవరి 10 ప్రభాతవార్త:

వార్తా దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ను కోరా హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కోరా శ్రీ యాదవ్ చేతుల మీదగా ఆవిష్కరించారు. శనివారం పాల్వంచ కే ఎస్ పి రోడ్ లోని నటరాజ్ సెంటర్ గాంధీ రోడ్ జామా మసీదు ఎదురుగా ఉన్న కోరా హాస్పిటల్ లో కేలండర్ను ఆవిష్కరించి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం సంచలనాత్మక కథనాలను ప్రచురిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తమ కథనాల ద్వారా ఏకరూవు పెడుతున్న పత్రిక యాజమాన్యాన్ని అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని



కథనాలతో పత్రిక మరింత వృద్ధి చెందాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పాల్వంచ క్రైమ్ రిపోర్టర్ సయ్యద్ వలి, టౌన్ రిపోర్టర్ శివరాం పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకోండి..

– ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక

– క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యం

అన్నపురెడ్డిపల్లి, జనవరి 10, ప్రభాతవార్త:



ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంను అన్నపురెడి పల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో నిర్వహిస్తామని. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక. శనివారం తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలున్నా అన్నపురెడ్డి పల్లి, పెద్దిరెడ్డిగూడెం, పెంట్లం, గుంపెన, నర్సాపురం, అబ్బుగూడెం గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో ఈనెల (జనవరి) 12, 17, 19, 21, 23, 27 తేదీల్లో గ్రామ పంచాయతీల వారీగా ఆరోగ్య శిబిరాల నిర్వహణ జరుగుతోందని. ప్రభుత్వ వైద్యాధికారిణి ప్రియాంక అన్నారు. దీర్ఘకాలకంగా దగ్గు, జ్వరం. ఆకలి మందగింపు, చెమటలు పట్టడం. దగ్గుతున్నప్పుడు రక్తస్రావం, బరువు తగ్గటం వంటి లక్షణాలున్నవారు ఆరోగ్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకొని. చికిత్సలు పొందాలని ప్రజలను కోరారు. మొబైల్ ఎక్స్రే మిషన్ ద్వారా క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి. వ్యాధి తీవ్రత నిర్ధారణ బట్టి ఆరు నెలల నుండి ఏడాది వరకు చికిత్సలు అందించబడతాయని. వైద్యురాలు తెలియజేశారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ స్వాతి

పాల్వంచ టౌన్, జనవరి 10 ప్రభాతవార్త:



వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న శ్రీరక్షా హాస్పిటల్ అధినేత డాక్టర్ స్వాతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. యాజమాన్యానికి విలేకరులకు, పాల్వంచ పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వార్తాపత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని తాను ప్రతిరోజు వార్తాపత్రిక చదువుతానని చెప్పారు. అందరు ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ రిపోర్టర్ సయ్యద్ వలి టౌన్ రిపోర్టర్ శివరాం పాల్గొన్నారు.

# వార్తా కథనాలు బాగుంటాయి

– క్యాలెండరు ఆవిష్కరణలో లేంకా రాము

పాల్వంచ టౌన్, జనవరి 10 ప్రభాతవార్త:



వార్తాపత్రికలో వస్తున్న కథనాలు బాగుంటాయని తాను నిత్యం పత్రికను చదువుతూ ఉంటారని పాల్వంచ ధనలక్ష్మి జువెలరీ అధినేత లేక రాము అన్నారు. శనివారం రాత్రి నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిరోజు మంచి మంచి కథనాలను ప్రచురిస్తున్న వార్త యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ రిపోర్టర్ సయ్యద్ వలి టౌన్ రిపోర్టర్ శివరాం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా పండుగను విజయవంతం చేయాలి

**బోనకల్, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు. ఇన్చార్జి నీలవేణి తెలిపారు. మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26 నుండి 30వ తేదీ వరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఇళ్లపై కాంగ్రెస్ జెండాలను కట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్. ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు మండల ఇన్చార్జీలు విజయ్ కుమార్, చిట్టిబాబు, ఎర్రం శెట్టి సుబ్బారావు.



సర్పంచులు భద్రునాయక్, మర్రి సురేష్. నాయకులు మోదుగు సుధీర్ బాబు ,పాపారావు, కోటేశ్వరరావు. బోయినపల్లి వెంకటేశ్వర్లు. స్వామి. జన ప్రియ కుమార్. వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## చైనా మాంజ అమ్మకాలపై ఆకస్మిక తనిఖీలు

ముదిగొండ ప్రభాతవార్త:



ముదిగొండ పోలీస్ ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని పలు కిరాణా, ఫాన్సీ షాపులలో చైనా మాంజ అమ్మకాలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిషేధితమైన చైనా మాంజ విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణదారులతో మాట్లాడిన పోలీసులు, చైనా మాంజ అమ్మకం నేరమని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజను విక్రయించినా లేదా నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగల సమయంలో చిన్నపిల్లలు, యువత ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున చైనా మాంజ అమ్మకాలు పూర్తిగా నిషేధించబడినవని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు అన్నారు.



## సంక్రాంతి సెలవులకు ఊరు వెళ్తున్నారా అయితే తస్మాన్ జాగ్రత్త




ముదిగొండ ప్రభాతవార్త:

సంక్రాంతి పండగ సెలవుల నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు స్వగ్రామాలకు వెళ్లనున్న దృష్ట్యా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా సీఐ మురళి మాట్లాడుతూ, సెలవుల కోసం ఊరికి వెళ్లే వారు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చి వెళ్లాలని అన్నారు. ఇళ్లలోని నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను తమతో పాటు తీసుకెళ్లాలని లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచాలని ఆయన తెలిపారు. ఇళ్లు ఖాళీగా ఉండే సమయంలో చోరీలకు అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. అలాగే తమ వీధుల్లో లేదా కాలనీల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు ఎవరైనా కనబడితే వెంటనే డయల్ 100 కు గానీ, లేదా ముదిగొండ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712659130 కు గానీ ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ మురళి అన్నారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టడం సాధ్యమని, సంక్రాంతి పండగను భద్రతతో, ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## జిల్లా జట్టుకు ఎంపికైన సిరిపురం విద్యార్థులు..

మధిర జనవరి 10 ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడలకు గాను జిల్లా నుంచి ప్రాతినిధ్యం కోకో జట్టుకు మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం కల్లూరు మినీ స్టేడియంలో జిల్లా జట్టు ఎంపిక జరిగింది. కె. శ్రావణి పి. రమాదేవి జి. శ్రావణి. సబిత వడ్లకుంట కార్తీక్. తాళ్లూరిహర్షవర్ధన్. ఎంపికైన వారిలో ఉన్నారు. ఈ విద్యార్థులకు గడిచిన ఆరు నెలలుగా శిక్షణ పొంది మండలం లో జోనల్ లో జిల్లాలో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఆరు నెలలుగా శిక్షణ ఇస్తున్న పిఈటి(వాలంటరీ) యంగల కోటి నీ, జట్టుకు ఎంపికైన విద్యార్థులను స్కూల్ హెడ్మాస్టర్ మురళీమోహన్ ఇన్చార్జ్ కొప్పుల శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



## రక్తాన్ని దానం చేయండి ప్రాణాలను కాపాడండి...

చింతకాని ప్రభాతవార్త జనవరి 10:

రక్తాన్ని దానం చేయటం ద్వారా అనేకమైన ప్రాణాల్ని కాపాడుకోవడం జరుగుతుందని ఆకలవంచ సర్పంచ్ నారగని రాంబాయి పేర్కొన్నారు మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి జన్మదిన సందర్భంగా తలెస్సీమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు సందర్భంగాసర్పంచ్ రాంబాయి మాట్లాడుతూగోపి పుట్టినరోజున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ రక్తదాన శిబిరం లో అనేక మంది రక్త దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు తన పుట్టినరోజున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన కొండా గోపి ఇంకా భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండా గోపి మాట్లాడుతూ తన పుట్టినరోజున రక్తదానం చేసిన మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం తన పుట్టినరోజున పేదలకు నిత్యవసర సరుకులు అందిస్తున్నానని, ఈ సంవత్సరం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం విజయవంతం కావడంపట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటి శాంతయ్య, మాజీ సర్పంచ్ సామినేని అప్పారావు, వివిధ పార్టీల నాయకులు ఆలస్యం రవి, రౌతు అప్పారావు, కందరబోయిన కొండలరావు , అంబటి సైదేశ్వర రావు, వంకాయలపాటి త్రివేణి, శివ, సామినేని బాబురావు , అంబటి లచ్చయ్య , కోపూరి నవీన్, కాసాని బుచ్చిబాబు, అన్నెపోగు తిరుపతిరావు, అంబేద్కర్ నాగరాజు, కోరిపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శి మంగయ్య, అనగాని రామారావు, సత్యనారాయణ, పామర్తి శ్రీను సత్తెనపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.



## సాంప్రదాయాల లోగిల్లుగా గ్రామాలు

### - సంక్రాంతి క్రీడలను ప్రారంభించిన రూరల్ సీఐ

మధిర జనవరి 10 ప్రభాతవార్త :

తెలుగు రాష్ట్రాల్లో సాంస్కృతి సంప్రదాయాలను మేలువింపు గా పల్లెల్లో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం గొప్పస్ఫూర్తినిస్తుందని మధిర రూరల్ సీఐ డీ.మధు అన్నారు. శనివారం మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగాగుర్రం సత్యం వారి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామీణ క్రీడలను ఆయన ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ గ్రామాలలో ఒక ఆనందకరమైన పరిస్థితులను నెలకొల్పుతోందని అన్నారు. మూడు రోజుల పాటు జరిగి ఈ పండుగ దినాలలో ప్రతి ఒక్క కుటుంబం ఆనందోత్స వాలతో జరుపుకోవడం రైతుల ఇళ్లలో పండించిన ధాన్యం ఇతర పంటలు తీసుకురావడం సంప్రదాయాలకు అనుగుణంగా రంగవల్లులు హరిదాసుల కీర్తనలు నేటికీ కొనసాగుతుండడం మన సంస్కృతి పట్ల ప్రజల్లో ఉన్న మక్కువ కు నిదర్శనం అన్నారు. ప్రస్తుతం నిత్యం మానసిక ఒత్తిడిలకు గురయ్యే యువత లో శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతతను నెలకొల్పడంతో పాటు క్రీడా స్ఫూర్తితో స్నేహ సంబంధాలను పెంచుకునేందుకు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడా పోటీలు దోహదపడతాయి అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమే అయినా, క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే నిజమైన విజయం అని ఆయన స్పష్టం చేశారు బాధ్యతలతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి చూపుతూ ఉత్సాహంగా పాల్గొనడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడ ల కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## భరత్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

మధిర జనవరి 10 ప్రభాతవార్త :

సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని పట్టణంలోని భరత్ విద్యా సంస్థల లో ముందస్తు సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి కరస్పాండెంట్ విద్యాలత ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత పాల పొంగలి తో ప్రారంభించారు తరువాత విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పతంగులతో పాఠశాల ఆవరణలో ఎగురవేశారు. అనంతరం భోగి మంటలు వాటి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గోదాదేవి వేషధారణలో హరిచంద్ర హరిదాసు వేషధారణలో టెన్నిస్వర్ కృష్ణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈరోజు పేరెంట్స్ టీచర్ మీటింగ్ లో తల్లితండ్రులు వాళ్ల పిల్లలు యొక్క విద్య విషయాలలో ప్రతిభ గురించి తెలుసుకోవడం వారి నుంచి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగినది... ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లు కోటేశ్వరరావు ,ఉమా ఇన్చార్జెస్ రవీందర్ రెడ్డి, స్రవంతి ఆర్ట్ టీచర్ పూజిత, పి ఈ టి నీలిమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మాస్టర్ మైండ్ కిడ్స్ స్కూల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**పాల్వంచ టౌన్, జనవరి 10 ప్రభాతవార్త:**

పాండురంగాపురంలోని మాస్టర్ మైండ్ కిడ్స్ స్కూల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని, తెలుగువారి సంస్కృతి–సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆకర్షణీయమైన రంగురంగుల రంగవల్లులను వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాజు మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. నేటి తరం విద్యార్థులకు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. తెలుగువారి సిరిసంపదలకు చిహ్నమైన ముగ్గులు కేవలం ఒక కళ మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, ఏకాగ్రత, సృజనాత్మకతలకు నిదర్శనమని పేర్కొంటూ విద్యార్థినిలను అభినందించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన



విద్యార్థినిలకు అధ్యాపకులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చైతన్య, సమీరా, రేచల్, అరుణ, శిరీష, కవిత, లక్ష్మీ ౖ, శ్రావణి, రవళి, వంశీ, గీత, అజయ్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమాచారం ఇవ్వండి... సంరక్షిస్తాం...

- సంక్రాంతికి ఊరెళ్తున్నారా...?
- విలువైన వస్తువులను లాకర్లలో, సురక్షిత ప్రదేశాల్లో భద్రపరుచుకోండి
- సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, జనవరి 10 ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా ఇండ్లకు తాళం వేసి దూరప్రాంతాలకు ప్రయాణాలు చేసే వారికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు కీలక సూచనలు చేశారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు బయటికెళ్లే వారు ముందు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. పండుగ సెలవులకు చాలా మంది కుటుంబ సమేతంగా ఊర్లకు వెళ్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశముందని ఎస్పీ పేర్కొన్నారు.



ప్రయాణానికి ముందే సమీపంలోని పోలీస్ స్టేషన్లో సమాచారం అందిస్తే, పెట్రోలింగ్‌లో భాగంగా సిబ్బంది ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతారని తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదని ఎస్పీ సూచించారు. వాటిని బ్యాంకు లాకర్లలో లేదా ఇతర సురక్షి త ప్రాంతాల్లో భద్రపరుచుకోవడం ఉత్తమమని సూచించారు. ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను నివారించవచ్చని, తద్వారా పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చని పేర్కొన్నారు. నేరాలు జరిగిన తర్వాత స్పందించడమే కాదు, నేరాలను ముందుగానే నివారించడం కూడా పోలీసుల భాద్యతేనని, ఇందుకు ప్రజల సహకారం చాలా అవసరం అని తెలిపారు. పండుగ సీజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు, మీ ఇళ్ల భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. అత్యవసర సమయంలో వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

- కార్పొరేషన్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి
- కమిషనర్‌ను కలిసిన కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం టౌన్, జనవరి 10 ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేషన్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ౖ కమిషనర్ సుజాతను కోరారు. శనివారం కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతినెల 4వ తేదీ లోపు పారిశుద్ధ్య కార్మికులకు గౌరవ వేతనం చెల్లించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నప్పుడు నాల్గవ తేదీ లోపు వేతనాలు చెల్లించామని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ, సమ్మక్క సారక్క జాతర ఉన్న నేపథ్యంలో కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. పదవ తేదీ వచ్చిన పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు నేటికీ గౌరవ వేతనం అందలేదని విమర్శించారు. తద్వారా పారిశుద్ధ్య కార్మికులు పనులు మానేయడంతో కొత్తగూడెం కార్పొరేషన్ మురికి కూపంగా మారుతుందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని స్పష్టం చేశారు.

## సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం...

- ఏరియా జీఎం ను కలిసిన ఎండి రజాక్

**రుద్రంపూర్, జనవరి 10 ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును జీఎం ఆఫీస్ కలిసి కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగులకు త్వరగా ఇచ్చే విధంగా చూడాలని కోరారు. అలాగే కొంత కాలంగా పెండింగ్లో ఉన్న పలు సమస్యలపై చర్చించడం జరిగింది. సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఐఎన్టీయూసీ యూనియన్



పోరాటం చేస్తుందని, ఈ యొక్క సమస్యల్ని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు తెలియజేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమస్యలపై స్పందించిన జనరల్ మేనేజర్ పై అధికారులతో మాట్లాడి త్వరగా ఇచ్చే విధంగా చూస్తానని తెలపడం జరిగింది.

## గీతాంజలిలో సంక్రాంతి సందడి

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 10 ప్రభాతవార్త:**

శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ టి. వి అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మ, అరుణ్ లు సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. సంక్రాంతి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఉల్లాసంగా ఉత్సాహంగా విద్యార్థులు ఈ వేడుకలను అంబరాన్ని అంటే ఎలా ఘనంగా నిర్వహించారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## సంక్రాంతి సెలవుల్లో ఊరెళ్తున్నారా...

- అయితే తస్మాత్ జాగ్రత్త
- సూచనలు చేసిన పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్

**పాల్వంచ క్రైమ్, జనవరి 10 ప్రభాతవార్త:**



సంక్రాంతి సెలవులకు వెళ్లే వారు తస్మాత్ జాగ్రత్త వహించాలని, ప్రజలు సూచనలు తప్పకుండ పాటించాలని పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ అన్నారు. ఇంట్లోని బంగారు అభరణాలు, నగదును జాగ్రత్తగా భద్రపర్చుకోవాలి లేదా బ్యాంకు లాకర్ భద్రపర్చుకోవాలని, బీరువా తాళాలు ఇంటిలోనే ఉంచకుండా తమవెంట తీసుకొని పోవాలన్నారు. నగదు, బంగారం ఉన్న ఇంటిలో ఎవరు లేరు అనే విషయం బయటకు తెలవకుండా చూసుకోవాలని, ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టంను, సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బయట గేటు తాళం వేయకూడదు, లోపలి నుండి బెడమ్ పెట్టాలని, ఇంటిలోపల, బయట లైటు వేసి వుంచాలఅన్నారు. అపార్ట్మెంట్లలో సిసి కెమెరాలు మరియు వాచ్మేనను ఏర్పాటు చేసుకోవాలని, ఊరికి వెళ్ళేటప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్ లో యూపీఓ / డబ్ల్యూపిఓ కానిస్టేబుల్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రజలు, పోలీసులు సమన్వయంతో కలిసి పనిచేస్తే చోరీలను నియంత్రించుకోగలమని, ఇండ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలన్నారు. ఇంటిలో ఎవరు లేరు అనే విషయము బయట కు తెలవకుండా తాళము వేయవలెయునని, ఎవరైనా వార్డులు మరియు కాలనీలలో, అపార్ట్మెంట్ పరిసర ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు అనిపిస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. స్థానిక నివాసితులు సంఘాలను ఏర్పాటు చేసుకోని రాత్రివేళల్లో గస్తీ తిరుగవచ్చునని, దొంగతనాలు తగ్గించడానికి 50 నుండి 100 మంది సంఘంగా ఏర్పడి వారి ప్రాంతాలకు గస్తీ తిరగటానికి వాచ్మెన్ ను నియమించుకొవాలని అన్నారు.

## పాడి పంటల పండుగ, సంక్రాంతి పండుగ

– మోడ్రన్ ఇఖ్రాలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**రుద్రంపూర్, జనవరి 10 ప్రభాతవార్త:** సంక్రాంతి ధార్మిక పండుగ కాదని, పాడి పంటల పండుగ, రైతుల పండుగ అని కులమతాలకు అతీతంగా మనందరి పండుగ అని స్థానిక భద్రాద్రి కొత్త గూడెం జిల్లా రామవరం లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ... రైతే దేశానికి వెన్నెముక అని, అన్న ప్రదాత అని అలాంటి రైతులు పంట చేతికి వచ్చాకా ఆ పై వాడికి కృతజ్ఞతలు తెలిజేస్తూ జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. రైతులు సంతోషం గా ఉంటేనే మనమంతా సుఖసంతోషాలతో ఉంటామని , అలాంటి రైతన్నల పండుగ సంక్రాంతి కులమతాలకు అతీతంగా గౌరవించాలి కోరారు. మన సంతోష సమయంలో మనకు అన్నం పెట్టే రైతన్నను జ్ఞాపకం చేసుకోవాలని, వీలైతే ఒక్కరి కన్న సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయులు లక్ష్మీ ౖ ప్రసన్న, నీలా, అనితా, సరస్వతీ శిరీషా నసరత్ , నాజియా, సల్మా, జేఫీషా, లతీఫా, ఖాజా. తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ కిడ్జ్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 10, ప్రభాతవార్త:**





స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. భోగి, సంక్రాంతి, కనుమ సంబురాలు పాఠశాలలో హోరెత్తాయి. పాఠశాల ప్రాంగణాల నిండా ముగ్గుల తోరణాలు కనువిందు చేశాయి. విద్యార్థులు భోగి మంటలు వేసి సందడి చేయగా చిన్నారులకు భోగిపండ్ల వేడుక సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సంబురాలను మూడు రోజులపాటు నిర్వహించుకుంటున్నా మమన్నారు. భోగి మంటలు అందరి జీవితాలలో నూతన ఉషస్సులను నింపుతున్నాయని, సంక్రాంతి సంబురాలు తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తున్నాయి అన్నారు . కనుమ పర్వదిన వేడుకలు అన్నదాతల జీవన నేస్తాల స్వాంతనను దశదిశలా చాటి చెప్పుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# న్యూ ఇరాలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం, జనవరి 10, ప్రభాతవార్త:**



న్యూ ఇరా పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణ లో పాల్గొని, సంక్రాంతి పండుగ ప్రముకృతను చాటి చెప్పారు. విద్యార్థుల చేత ముగ్గుల పోటీలు, సంస్కృతిక కార్యక్రమములు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బొమ్మల కొలువు, భోగి మంటలు, గాలి పాతాళ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు హరిదాసు వేషధారణ లో పాటలు పాడుతూ పండగ వాతావరణాన్ని మరింత ఉత్సాహ భరితంగా మార్చారు. పాఠశాల చైర్మన్ ఐ వి రమణారావు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపమని, ఈ వేడుకలు విద్యార్థులకు మన పండుగలకు వెనుక వున్నా ఆచారాలు, విలువలను అర్థమయ్యేలా చేస్తాయి అని, ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు విద్యతోపాటు సంస్కారవంతమైన పౌరులుగా ఎదుగుతారని ఆకాంక్షి ంచారు.అలాగే పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పి భుమేశ్వర రావు మాట్లాడుతూ.. విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాకుండా జీవన నైపుణ్యాలను, సంస్కృతీ, సంప్రదాయాలను కూడా కలిగి వుండాలని, సంక్రాంతి పండుగ వేడుకలు సందర్భంగా నిర్వహించిన బొమ్మల కొలువు, భోగిమంటలు, హరిదాసు వేషధారణ, గాలిపటాల ప్రదర్శన వంటి కార్యక్రమాలు విద్యార్థులలో సంస్కృతిక వారసత్వం పై గౌరవం పెంచుతాయని అన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

**ఖమ్మం విద్యా విభాగం, జనవరి 10 ప్రభాతవార్త :**




శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటేలా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పల్లె వాతావరణాన్ని తలపించేలా రంగవల్లులు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, బొమ్మల కొలువు, పిండి వంటకాలతో పాటు విద్యార్థుల హరిదాసుల వేషధారణలు, గంగిరెద్దుల ఆటలు మన సంస్కృతి, సాంప్రదాయలతో అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ సూర్యభగవానుడు మకరరాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా గ్రామాలలో రైతుల వ్యవసాయం సమృద్ధిగా జరిగి కొత్త పంటలు ఇంటికి వచ్చినందున భోగి, మకరసంక్రాంతి మరియు కనుమని జరుపుకుంటామంటూ పతంగుల మాదిరిగా ఆకాశమంత ఎత్తులకు వెళ్ళి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. కొండా అన్విత మాట్లాడుతూ పండుగల ద్వారా గ్రామీణ సంస్కృతి, భారతీయ సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేస్తూ నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి ,ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.






# సర్వజ్ఞలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 10, ప్రభాతవార్త:**



సర్వజ్ఞ పాఠశాల లో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ వేడుకలో భాగంగా ఖమ్మం జిల్లా సెషన్స్ జడ్జిగా బాధ్యతలు చేపట్టిన ఎం. అర్చన కుమారి ప్రత్యేక అతిధిగా విచ్చేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ ఆర్ వి నాగేంద్ర కుమార్, నీలిమతో కలిసి ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి అర్చన కుమారి మాట్లాడుతూ ..ఈ పాఠశాల యొక్క ప్రాముఖ్యత విశిష్టత గురించి కొనియాడారు. ఈ రోజుల్లో ఏఐ మీద ఆధారపడకుండా,మొబైల్ వాడకం తగ్గించాలని, పిల్లలు, పెద్దలు వారి వారి సొంత తెలివి, విద్యా బుద్ధులు ప్రదర్శించి ముందడగు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నీలిమ ,డైరెక్టర్ ఆర్ వి నాగేంద్ర కుమార్ , ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# త్రివేణిలో సంక్రాంతి సందడి



**ఖమ్మం విద్యా విభాగం జనవరి 10 ప్రభాతవార్త:**

త్రివేణి పాఠశాలలో సంక్రాంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగల యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్నంకు కృతజ్ఞతలు తెలిపిన నేలకొండపల్లి మండల వాసులు

**ఖమ్మం అర్బన్, జనవరి 10(ప్రభాతవార్త):**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరాపురం వాస్తవులు అన్నం ఫౌండేషన్ వ్యవ్యస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలిపారు.రెండు రోజుల క్రితం ఖమ్మం పట్టణ పాత బస్టాండ్ లో ఒక 40 సంవత్సరాల వ్యక్తి ఒంటి మీద బట్టలు లేకుండా అచేతన స్థితిలో పడిఉండగా పాత బస్టాండ్ అధికారులు, 1 టౌన్ పోలీసులు అన్నం సేవా ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు, అన్నం శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్ళి ఆ వ్యక్తిని ఆశ్రమానికి తీసుకుని వచ్చి వైద్యం చేయించగా కోలుకొని తన పేరు అనంత శివకేశవ గుప్తా అని, ఊరు రాజేశ్వరాపురం అని, నేలకొండపల్లి మండలం, ఖమ్మం జిల్లా అని తన వివరాలు తెలుపడంతో అన్నం శ్రీనివాస రావు అతని కుటుంబ సభ్యుల ఆచూకీ తెలుసుకొని సమాచారం అందించారు.శనివారం అతనిని తీసుకెళ్లడానికి అతని తల్లి కందుకూరి పద్మావతి, మేనమామ వెంకటేశ్వర రావు రాగా, పాత బస్టాండ్ అధికారుల సమక్షంలో అనంత శివకేశవ గుప్తా ను అప్పగించారు.కనిపించకుండా పోయిన కొడుకుని తిరిగి చూసేసరికి కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేవు.వారు అన్నం శ్రీనివాస రావుతో పాటు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులు రోడ్డు భద్రతపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**- భద్రాచలం ఎం.వి.ఐ. సంగం వెంకట పుల్లయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 10:**



మణుగూరు మండలంలోని మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల (పినపాక) బాలికల పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రతామాసోత్సవాలు-2026 సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సరిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కో-కరిక్యులర్ యాక్టివిటీస్ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో, అదే విధంగా రోడ్డు భద్రతపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండటం కూడా అత్యంత అవసరమని తెలిపారు. ప్రస్తుతం పురుషులు మాత్రమే కాకుండా మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నట్లే వాహన డ్రైవర్లుగా ముందుకు వస్తున్నారని, అందువల్ల ప్రతి వాహన డ్రైవర్ తప్పనిసరిగా రోడ్డు పక్కన ఉన్న ట్రాఫిక్ బోర్డులు, సిగ్నల్స్ అర్థం తెలుసుకొని వాటిని కచ్చితంగా పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన ఉండటం వల్ల పిల్లలు రోడ్డుపై నడిచేటప్పుడు, సైకిల్ తొక్కేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటిస్తారని, తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణ నష్టం లేకుండా తమను తాము కాపాడుకోవచ్చని వివరించారు. అలాగే రోడ్డు ఆటస్థలం కాదని, రోడ్డుపై ఆటలాడకూడదని, ఒక వైపు నుంచి మరో వైపు దాటేటప్పుడు ఇరువైపులా చూసి వాహనాలు రాని సమయంలోనే దాటాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగాఅతివేగం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, మద్యం లేదా నిద్ర మత్తులో వాహనం నడపడం, దూర ప్రయాణాల్లో విరామం తీసుకోకపోవడం, రోడ్డు మీద దృష్టి పెట్టకపోవడం వంటి అంశాలను వివరించారు. అతివేగంగా వాహనం నడిపితే బ్రేక్ వేసినా కంట్రోల్ కాక ప్రమాదాలు జరిగి, డ్రైవర్‌తో పాటు ప్రయాణికులు, పాదచారులు, ఇతర రోడ్డు వినియోగదారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహన డ్రైవర్లకు నాణ్యమైన హెల్మెట్, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారికి సీట్ బెల్ట్ తప్పనిసరిగా ప్రాణాలు కాపాడుతాయని పేర్కొంటూ, అమ్మ జన్మనిస్తే - హెల్మెట్, సీట్ బెల్ట్ పునర్జన్మనిస్తాయ అని తెలిపారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ ప్రిన్సిపాల్ జె. జయశ్రీ, ఉపాధ్యాయులు మమత, సుజాత, బి. జ్యోతి, కొమురమ్మ, శ్రావణి, సరిత పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.




# హోరా హోరిగ కొనసాగినా కబడ్డీ పోటీలు

**- ఉత్తమ ప్రతిభ కనబరిచిన తెలంగాణ జట్టు**

**- నేడు జరగనున్న ఫైనల్ పోటీలు**

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 10:**



ఎస్ జి ఎఫ్ 69వ అండర్ 17 జాతీయ కబడ్డీ పోటీలు మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో 4వ రోజు శనివారం హోరా హోరిగా జరిగాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, విద్యా విభాగాల నుంచి వచ్చిన ప్రతిభావంతమైన జట్ల క్రీడాకారులు పోటీపడుతూ అభిమానులకు ఉత్కంఠభరిత క్రీడానుభూతిని అందిస్తున్నాయి. ఉదయం జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో ఎనిమిది మ్యాచ్‌లు జరిగాయి. తొలి మ్యాచ్‌లో పంజాబ్ జట్టు విద్యా భారతి జట్టుపై 57 56 స్వల్ప తేడాతో విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో తెలంగాణ జట్టు కేరళపై 62-44 తో ఆధిపత్యం చూపింది. మూడో మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ జట్టు ఆంధ్రప్రదేశ్‌పై 70-44తో ఘన విజయం నమోదు చేసింది. నాలుగో మ్యాచ్‌లో పుదుచ్చేరి జట్టు గుజరాత్‌పై 49-44తో గెలిచింది. ఐదో మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టు మణిపూర్‌పై 55-37తో విజయం సాధించగా, ఆరో మ్యాచ్‌లో కర్ణాటక జట్టు సీబీఎస్ఈపై 63-44తో గెలుపొందింది. ఏడో మ్యాచ్‌లో హర్యానా జట్టు మధ్యప్రదేశ్‌పై 67-33తో స్పష్టమైన ఆధిక్యం సాధించింది. ఎనిమిదో మ్యాచ్‌లో తమిళనాడు జట్టు మహారాష్ట్రపై 53-40తో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత పొందింది. మధ్యాహ్నం తర్వాత జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో పంజాబ్‌తో జరిగిన పోరులో తెలంగాణ జట్టు 68-46తో గెలిచి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. పుదుచ్చేరిపై ఉత్తరప్రదేశ్ జట్టు 69-45తో విజయం సాధించి సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. తమిళనాడు-హర్యానా మధ్య జరిగిన మ్యాచ్‌లో హర్యానా జట్టు 51-50తో స్వల్ప తేడాతో గెలిచి సెమీఫైనల్‌కు చేరుకుంది. పోటీలలో ఆటగాళ్ల వేగం, రైడింగ్ నైపుణ్యం, డిఫెన్స్ సమన్వయం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై జట్లకు ఉత్సాహం అందించారు. ఆదివారం సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్న నేపథ్యంలో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. విజేతగా నిలిచేది ఏ జట్టో చూడాలంటే చివరి మ్యాచ్‌ల వరకు ఎదురుచూడాల్సిందే. అదేవిధంగా ఇప్పటివరకు నాలుగు రోజుల పాటు జరిగిన క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు, అతిథులకు, జట్టు కోచ్ లకు కావలసిన అన్ని రకాల వసతి సౌకర్యాలను స్థానిక అధికారులు, కంది చారిట్రబుల్ ట్రస్టు నిర్వాహకులు కంది సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు, మోరిటేక్ ఫౌండేషన్ నిర్వాహకులు కంది విశ్వభారత్ రెడ్డి ఆధ్వర్యంలో సమర్థవంతంగా జరిగాయి.



# పతంగులతో పాటు పక్షులకూ రక్షణ అవసరం

**- అటవీ, పోలీస్ శాఖల సంయుక్త అవగాహన**

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 10:**



సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేసే ఉత్సాహంతో పాటు పక్షుల ప్రాణరక్షణ సైతం ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని అటవీ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో పిలుపు నిచ్చాయి. మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామంలో సి ఐ వెంకటేశ్వరరావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని కలిసి అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ తేజస్విని మాట్లాడుతూ పతంగులు ఎగురవేసేందుకు కేవలం కాటన్ దారాలనే ఉపయోగించాలని సూచించారు. ప్రమాదకరమైన చైనా మాంజా వల్ల పక్షులు తీవ్రంగా గాయపడటమే కాకుండా, మనుషులకు సైతం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఖిచైనా మాంజాపై ప్రజలకు అవగాహన కల్పించి పక్షులను రక్షి ద్దాం అనే నినాదంతో వాల్‌పోస్టర్‌ను వారు విడుదల చేసినట్లు తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చైనా మాంజాను అమ్మినా, నిల్వ చేసినా లేదా రవాణా చేసినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చైనా మాంజా అక్రమ వ్యాపారంలో పట్టుబడితే ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. చైనా దారం అమ్మకం లేదా నిల్వకు సంబంధించిన సమాచారం ఉంటే 04023231440 లేదా 18004255364 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని ప్రజలకు సూచించారు. అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ సురేష్‌తో పాటు అటవీ శాఖ, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. పండుగ ఆనందం బాధ్యతగా కొనసాగితేనే ప్రకృతి, పక్షి జాలాన్ని కాపాడగలమని అధికారులు ప్రజలను కోరారు.

# మారెళ్ళ పాడును త్వరితగతిన పూర్తి చేయాలి

**- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పాయం**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 10:**





మండలంలోని కాకతీయులు నిర్మించిన ప్రసిద్ధిగాంచిన తుమ్మలచెరువుకు, చింతల చెరువుకు, ఎర్రబొక్కల చెరువు కు సాగునీరు అందించి వాటిని గోదావరి నీళ్లతో నింపి అయకట్టు రైతులకు నిరంధించటానికి సీతారామ ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మిస్తున్న మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను శనివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అధికారులతో మాట్లాడుతూ మారెళ్ళ పాడు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు పరిశీలించిన లీలితి, త్వరితగతిన పూర్తిచేయాలని మార్చి నెల వరకు పనులు పూర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్, ఇరిగేషన్ ఏఈ సక్రు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...

**సత్తుపల్లి జనవరి 10 ప్రభాతవార్త :**

హిందువుల సాంప్రదాయ పండుగలో వరుసగా మూడు రోజులు పాటు సంతోషంగా జరుపుకునే అత్యంత ముఖ్యమైన సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు విలువైన బహుమతులను అందించారు. ఈ పోటీలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరు కాగా న్యాయ నిర్ణేతలగా శ్రీమతి వందనపు మంజుల సత్యనారాయణ, సోమిశెట్టి వాసంతి శ్రీధర్, కాటేపల్లి నాగ దేవిక లు వ్యవహరించారు. మొదటి బహుమతిని వినాయక గ్రాండ్ రెస్టారెంట్ అధినేత మోరిశెట్టి పవన్ కుమార్, మిక్సీని, రెండవ బహుమతి రైస్ కుక్కర్, మూడో బహుమతి




ఎయిర్ డ్రయర్, ను అందించగా 40 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులను ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుండు శ్రీనివాసరావు చే బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షుడు కాటేపల్లి దుర్గారావు, రీజియన్ చైర్ పర్సన్ పోకూరి కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పసుమర్తి జగదీష్, కోశాధికారి అనుమోతు నాని, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్, వనమా నరేష్, అనుమోతు సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరైన వారిలో ఉన్నారు.

# డ్రైవర్ల పోరాట ఫలితమె

## - సీఎం పీఎఫ్ చిట్టీలు అందజేసిన జిఎం

ఇల్లందు అర్బన్ జనవరి 10, ప్రభాతవార్త:

ఇల్లందు ఏరియా సింగరేణి కన్వెయన్స్ 79 మంది డ్రైవర్ల సీఎం పిఎఫ్, సుమారు ఒక కోటి పాతిక లక్షలు, రూపాయలు ప్రతి నెల జీతం నుండి కట్ చేసిన పైసలను వారి అకౌంట్లో యాజమాన్యం జమ చేయకపోవడం వలన, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియుసిఐ ఆధ్వర్యంలో, అనేక దఫాలుగా వినతి పత్రాలు ఇచ్చిన పరిష్కారం కాకపోగా సెప్టెంబర్ 22న, డ్రైవర్లు విధులు బహిష్కరించి సమ్మె చేయడం జరిగిందన్నారు. ఈ పోరాటం వల్లనే ఈరోజు వారి యొక్క సీఎం పిఎఫ్ చిట్టిలను అందజేయడం జరిగిందనీ, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి అన్నారు. శనివారం జిఎం ఆఫీస్ వద్ద జరిగిన డ్రైవర్ల




సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు జిఎం ఆఫీస్, హాస్పటల్స్, సిఎస్పి, వర్క్ షాప్ జెకె పై ఓసి కె ఓసి లో పనిచేస్తున్న డ్రైవర్ల సీఎంపీఎఫ్ సమస్య పెట్టకేలకు పరిష్కారం అయిందని అన్నారు. 2023, 24 ఒక సంవత్సరం సీఎం పిఎఫ్ యాజమాన్యం చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్స్ డ్రైవర్లు అస్లాం మహేష్ వెంకట్ వేణు రవి నాగరాజు కిషోర్ పాల్గొన్నారు.

# ఇంజనీర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా డా సంజయ్ నాయక్

టేకులపల్లి జనవరి 10 ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం బోడు గ్రామానికి చెందిన డా, బానోత్ సంజయ్ నాయక్ ఇంజనీర్స్ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం నవీ ముంబై లోని బి ఏ ఎన్ ఏ ఈ భవనంలో జాతీయ అధ్యక్షుడు, ఓ ఎన్ జి సి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్ కే సోనార్జి అద్వర్యం లో జరిగిన జాతీయ కమిటీ ఎన్నికల్లో మొత్తం 36 మందితో వేసిన కమిటీలో దక్షిణ భారత్ ఏ పీ , తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు నుంచి డా.సంజయ్ ని ఎన్నిక చేయడం విశేషం .ఈ మేరకు శనివారం అయన వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని ఏ ఐ ఎం ఎల్ వొక్సెన్ యూనివర్సిటీ లో అధ్యాపక విభాగాధిపతి (హెచ్ ఓ డి ) గా పనిచేస్తున్న సంజయ్ ఐఐటీ ధన్‌బాద్ నుండి కంప్యూటర్ సైన్స్ , ఇంజినీరింగ్‌లో పి హెచ్ డి, ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎం టెక్ , జే ఎన్ టీ యూ హైదరాబాద్ నుండి బీ టెక్ పూర్తిచేసిన ఆయన, విద్యా రంగంలో ప్రతిభను సామాజిక న్యాయ ఉద్యమంతో మేళవించిన



వ్యక్తిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన ప్రొఫెసర్, సామాజిక సంస్కర్త , గిరిజన నాయకుడు, విద్యార్థులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం చురుకైన పాత్ర పోషిస్తున్నారు. 2023 లో తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, 2024 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజాసేవను ప్రత్యక్ష రాజకీయ కార్యాచరణగా ముందుకు తీసుకెళ్లారు. డా. సంజయ్ నాయక్ తండ్రి బానోత్ బాలాజీరావు నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంట్రస్ట్ బోర్డు సభ్యుడిగా విశిష్ట సేవలు అందించారు. అకడమిక్ సాంకేతిక విద్య బోధన నుంచి రాజకీయ సామాజిక సేవల వరకు సాగిన డా. సంజయ్ నాయక్ ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకం. ఐక్యత సమానత్వం రాజ్యాంగ నిబద్ధతే మా మార్గం అని ఈ సందర్భంగా డా. బానోత్ సంజయ్ నాయక్ స్పష్టం చేశారు.

# బద్దుతండాలో క్రికెట్ సందడి

## - ప్రారంభించిన బోడ పున్న నాయక్, రవి రాథోడ్

టేకులపల్లి జనవరి 10 ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం బద్దూతండ గ్రామ పంచాయతీ యువత ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బిజెపి నాయకులు బోడా పున్న నాయక్, రవి రాథోడ్ బద్దుతండా సర్పంచ్ బానోతు నరేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానస ఉల్లాసం ఉత్తేజాన్ని కలిగిస్తాయని క్రీడాకారులు తారితమ్యాలు లేకుండా గొడవలు లేకుండా ప్రశాంతంగా పాల్గొనాలని బద్దూ తండా, కుంటల్లా, మొఖంపాడు, ఎర్రాయి గూడెం, పెట్రామ్ చేలక, పంచాయతీ క్రీడాకారులు ఆటలతో పాటు



భవిష్యత్తుపై దృష్టి పెట్టి మంచి స్థాయిలో స్థిరపడాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఊకె రామకృష్ణ, ఉప సర్పంచ్ భూక్య కాంతారావు, నైజం, జబ్బర్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం

టేకులపల్లి జనవరి 10 ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం లో నూతనంగా ఎన్నికైన పలు పంచాయతీ సర్పంచులకు జగదాంబ దేవి సేవలాల్ ఆలయ ప్రాంగణంలో సేవలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు పలు పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని నూతనంగా గెలిచిన సర్పంచ్లకు సన్మానించి జ్ఞాపికను అందజేశారు.



# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కోరం సురేందర్

**టేకులపల్లి జనవరి 10 ప్రభాతవార్త :** టేకులపల్లి మండలంగంగారం ఉమ్మడి గ్రామ న్పచాయతిలో కీ శే, జోగ చంద్రశేఖర్ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన జె సి ఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీసన్ 1 ను టాస్ వేసి ఆటను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ సర్పంచ్ రుక్మిణి గ్రామ యువత సహకారంతో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంటుకు చంద్రశేఖర్ సతీమణి భాగ్యలక్ష్మి మ్ర వారి పేరుమీద మొదటి బహుమతి అందజేయనున్నారు ఈ కార్యక్రమంలో జోగా రామనాథం, మూతి కృష్ణ, బాడిషా నాగేష్, ఇరప మల్లయ్య, జోగా వెంగయ్య, ప్రవీణ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# 12న దుకాణముల బహిరంగ వేలం

కల్లూరు, జనవరి 10, ప్రభాతవార్త :

కల్లూరు లోని శ్రీ కాశ్మీర దేవర మహా క్షేత్ర దేవాలయ ప్రాంగణంలో శివరాత్రి సందర్భంగా పలు రకాల దుకాణములు నిర్వహించుటకు వేలంపాట నిర్వహించబడుతుందని మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్ తెలిపారు. ప్రాంగణంలో శివరాత్రి సందర్భంగా లడ్డు ప్రసాదం, మిఠాయిలు, కొబ్బరికాయలు, పార్కింగ్, కొబ్బరి చిప్పలు ప్రోగు చేయుట, ఎగ్జిబిషన్ పలు రకాల దుకాణంల నిర్వహించుట కొరకు వేలంపాట 12వ తేదీ సోమవారం ఉదయం నుంచి నిర్వహించబడుతుందని కావున ఆసక్తి కలిగిన వారు ధరావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని మేనేజర్ తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కన్నీటి వీడ్కోలు

## - చిన్ననాటి మిత్రుడి పాడె మోసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు, జనవరి 10, ప్రభాతవార్త:** రాజకీయాల్లో బిజీగా ఉండే నాయకుడిలో ఒక మమత గల స్నేహితుడు కనిపించారు. తనతో కలిసి పెరిగిన ప్రాణమిత్రుడు ఇక లేడన్న వార్త విని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కన్నీటి పర్యంతమయ్యారు.



కేవలం నివాళులర్పించడమే కాకుండా, తన మిత్రుడి కడసారి ప్రయాణంలో పాడె మోసి స్నేహబంధం యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన ఇమామ్ (ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్లర్క్, కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు) నిన్న గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇమామ్ నివాసానికి చేరుకున్నారు. జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ.. మిత్రుడి పార్థివ దేహాన్ని చూసి ఎమ్మెల్యే తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆయన కళ్ళు చెమర్చాయి. అనంతరం ఇమామ్ పార్థివ దేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మిత్రుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అంత్యక్రియల సమయంలో ఎమ్మెల్యే స్వయంగా ముందుకు వచ్చి పాడె మోశారు. స్మశాన వాటిక వరకు నడిచి వెళ్లి తన చిన్ననాటి మిత్రుడికి కడసారి వీడ్కోలు పలికారు. రాజకీయ హోదాను పక్కన పెట్టి ఒక సామాన్య మిత్రుడిలా ఆయన చేసిన పని అక్కడి వారిని కలిచివేసింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జానిపాషా, మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఎస్.కె జానీ, నాయకులు ఉలింగ సతీష్, జీవి భద్రర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేటీఆర్‌తో మున్సిపల్ ఎన్నికల సమీక్షాలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్..

ఇల్లందు అర్బన్, జనవరి 10, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శనివారం హైదరాబాదు నందు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో గులాబీ పార్టీ గెలుపే లక్ష్యంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేస్తే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు ఖాయం

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*అశ్వారావుపేట రూరల్, జనవరి 10 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. అశ్వారావుపేట, పేరాయిగూడెం, గుర్రాలచెరువు పంచాయతీలను కలిపి నూతన మున్సిపాలిటీ అశ్వారావుపేట ఏర్పడిన నేపథ్యంలో శనివారం స్థానిక శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రత్యేక



సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో మున్సిపల్ ఎన్నికలలో గెలుపే లక్ష ్యంగా పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్లాలని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడుతున్న పథకాలపై అవగాహన కల్పించడం ద్వారా పార్టీకి బలమైన మద్దతు ఏర్పడుతుందని తెలిపారు. అలాగే కార్యకర్తల ఐక్యత క్రమశిక్షణ సమన్వయంతో కూడిన పని తీరే విజయానికి మూలమని పేర్కొన్నారు. ప్రతి వార్డు స్థాయిలో బూత్ కమిటీలను బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందనే నమ్మకాన్ని కల్పించాలని అన్నారు. నూతన మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష ్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అశ్వారావుపేట ప్రజల ఆశీర్వాదాలతో ఘన విజయం సాధిస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాల్లో బిజెపి నాయకుల పూజలు

*అశ్వారావుపేట రూరల్, జనవరి 10 ప్రభాతవార్త:*

సోమనాథ్ మహాదేవాలయ పునర్నిర్మాణం పూర్తయి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అశ్వారావుపేట బీజేపీ మండల అధ్యక్షుడు మెట్ట వెంకటేష్ ఆధ్వర్యంలో శివాలయాల్లో భక్తిశ్రద్ధలతో శనివారం పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమనాథ్ ఆలయాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశాల మేరకు 1947లో పునర్నిర్మాణం ప్రారంభించారని, గుర్జార శిల్ప ౖశైలిలో గుజరాత్ సంప్రదాయ శిల్పులచే నిర్మించగా, 1951 మే 11న అప్పటి భారత రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆలయం ఘనంగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు అశ్వారావుపేట బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పమిడి లక్ష్మి నారాయణ, రాయుడు ఆంజనేయులు, మండల కార్యదర్శి మేడవరపు కృష్ణ ౖచైతన్య, జిల్లా నాయకులు సొలస పుష్కర్ కుమార్, బుడిపుటి శ్రీను, రావిక్రింది కుమార్ రాజా, జల్లిపల్లి ఫణి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎంపిల క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 10 ప్రభాతవార్త:*

గ్రామీణ వైద్యుల సంక్షమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణలో గ్రామీణ వైద్యుల




సేవలు అత్యంత కీలకమైనవని ప్రశంసించారు. మారుమూల గ్రామాలలో అత్యవసర సమయాల్లో ప్రజలకు తక్షణ సేవలు అందిస్తూ ప్రాణాలు కాపాడుతున్న గ్రామీణ వైద్యులు సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజలు ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని చిన్న సమస్యలను నిరక్ష ్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహారం ముఖ్యమైన వైద్య పరీక్షలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో గ్రామీణ వైద్యులు మరింత ముందుండాలని కోరారు ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల బలోపేతానికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షమ సంఘం నాయకులు గ్రామీణ వైద్యులు ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# పట్టణంలో రెండు రోజుల పాటు విద్యుత్ అంతరాయం

*అశ్వారావుపేట రూరల్, జనవరి 10 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట పట్టణంలో రెండు రోజుల పాటు అనగా ఆదివారం, సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు ప్రకటనలో తెలిపారు. 33కెవి, 11కెవి ఎల్‌టి వైర్స్ కొత్తవి వేస్తున్న నేపథ్యంలో ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 3గంటల వరకూ 11,12 తేదీల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# పేకాట శిబిరంపై పోలీస్‌ల దాడులు

*అశ్వారావుపేట రూరల్, జనవరి 10 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట పట్టణ సమీపంలో పేకాట శిబిరంపై పోలీస్‌లు మెరుపు దాడి నిర్వహించారు. పట్టణ పరిధిలోని నందమూరి కాలనీ శివారులో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు ఎస్‌ఐ యయాతి రాజు సిబ్బందితో దాడి చేసి 8మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అదే విధంగా రూ.28,450ల నగదు, 52పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముగ్గుల పోటీలకు వైరా ఇన్చార్జి ఏసిపి వసుంధర యాదవ్ ను ఆహ్వానించిన ఆర్యవైశ్య నాయకులు

*వైరా టౌన్ జనవరి 10 (ప్రభాతవార్త)*

ఈరోజు వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, సంతూర్ డిస్ట్రిబ్యూటర్ వనమా వెంకటేష్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ముగ్గుల పోటీలకు వైరా ఇన్చార్జి ఏసిపి వసుంధర యాదవ్ ను వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వర రావు, వైరా వాసవి కళ్యాణమండపం చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైరా ఏసిపి కార్యాలయంలో వసుంధర యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఆహ్వానించారు. మరియువైరా సీఐ కార్యాలయంలో సీఐ వెంకట ప్రసాద్ తో పాటు వైరా పోలీస్ స్టేషన్లో ఎస్సై పుష్పాల రామారావును సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి. మిఠాయిలు తినిపించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.






# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దమ్మపేటలో అలరించిన సంక్రాంతి సంబరాలు

## మహిళలకు ముగ్గుల పోటీలు

*దమ్మపేట, జనవరి 10 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని







అత్యంవారి గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో భోగిమంటలు, గంగిరెద్దుల ఆటలు, బొమ్మల కొలువులు తదితర కార్యక్రమాలు జరిపారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో పాల్గొని పలు ఆకర్షణీయమైన ముగ్గులను వేశారు. పలు రకాల ఆట పాటలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళ అద్యక్షురాలు పెండ్యాల రాజా, చిత్తలూరి ఉమ, దారా సుభాషిణి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయంలో జరుపుకునే సమకర సంక్రమణం పండుగ వేళల్లో కొత్త ధాన్యరాశులు ఇళ్ళకు చేరుకొని అందరికి సంతోషాలు నింపేది సంక్రాంతి పండుగ అని వక్తలు పేర్కొన్నారు. పల్లె సాంప్రదాయాలను ప్రతిబంబించేలా సాగిన ఈ కార్యక్రమం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ జిల్లా అద్యక్షులు దారా రమేష్, పెండ్యాల విజయ భాస్కర్, మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ అంకత మహేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, పసుమర్తి రామభద్రం, పోకూరి కృష్ణ, దారా ప్రసాద్, నారా వెంకటేశ్వరావు, సాయి ప్రదీప్, పోసి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగకు ఊరు వెళ్లేవారు పోలీస్ వారి సూచనలు పాటించండి

వైరా టౌన్ జనవరి 10 (ప్రభాతవార్త)

సంక్రాంతి పండుగ సెలవులకు ఊరు వెళ్లే వారు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలు తూ.చ తప్పక పాటించవలెను.ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు బంగారం, వెండి నగదు ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లో పెట్టుకోవాలి,లేదా వెంట తీసుకువెళ్ళాలి. ఊరెళ్తున్నామన్నా విషయాన్ని సోషల్ మీడియాలో, స్టేటస్ లో పోస్టు చేయెుద్దు.డోర్స్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టం వాడండి.ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి



సమాచారం ఇవ్వండి.సి.సి కెమెరాల లో ఆన్లైన్లో ఎప్పటికప్పుడు చూసుకుంటు ఉండండి.అపరిచిత వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీస్ వారికి తెలియజేయవలెను.శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతకటం, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది. అట్టి వారిపై నిఘా ఏర్పాటు చేయవలెను.ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి.పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది.ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు,వృద్ధులు "అపరిచితులు" సమాచారం పేరుతో వస్తే నమ్మకండి..తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో లో సమాచారం అందించండి. పోలీస్ శాఖ వారికి దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించండి. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించండి. లేదా డయల్ 100 ను సద్వినియోగం చేసుకోండి.

## మధువిద్యాలయంలోని సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు

వైరా టౌన్ జనవరి 10 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5 అవార్డులో ఉన్న మధు విద్యాలయం శనివారం విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు మరియు ఆట్ల పోటీలు



నిర్వహించడం జరిగింది. ఆటల పోటీలు పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లంపాటి వీరభద్రరావు మరియు రంజిత్ పాల్గొని విద్యార్థులతో బహుమతులు అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం మన తెలుగువారి సంప్రదాయం వాటి కట్టుబాట్లు గురించి వారు వివరించడం జరిగినది. అదేవిధంగా విద్యార్థులు వేసిన ముగ్గులను తిలకించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విద్యార్థినీలు విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ ముందస్తు సంక్రాంతి సంబరాలు

తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త



స్థానిక యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం విద్యాలయం నందు శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ టికె ప్రసన్నన్ మాట్లాడుతూ భారత దేశ సాంప్రదాయ పండుగలలో సంక్రాంతి అత్యంత పవిత్రమైన, ఆనంద భరితమైన పండుగ అన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టికే. మేరీ సోఫియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్త కేలండర్ ఆవిష్కరించిన తల్లాడ సర్పంచ్

తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త

వార్త జాతీయ దిన పత్రిక 2026 కేలండర్‌ను తల్లాడ మేజర్ పంచాయితీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఆవిష్కరించారు. స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా వార్తలను ప్రజల ముందుంచడంలో వార్త దిన పత్రిక కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో



వార్త రిపోర్టర్ ఎండి. బహదూర్, దుండేటి సత్యనారాయణరెడ్డి, కాసర్ల సురేందర్‌రెడ్డి, షేక్ చాంద్, యల్లయ్య, శ్రీను పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరించిన వైరా ఏసిపి

తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బొడ్రాయి యూత్ వెంకటా చలపతి దేవస్థానం నిర్వాహకులు రూపొందించిన పోస్టర్‌ను వైరా ఏసిపి వసుందర్ యాదవ్ ఆవిష్కరించారు. శనివారం కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం నిర్వాహకులు ఆమెను సన్మానించారు. సాంప్రదాయాల కనుగుణంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో అయిలూరి చిన్న కృష్ణారెడ్డి, ఇటుకల వెంకట చలపతి గౌడ్, బోజెడ్ల దిలీప్, వెంకట కృష్ణారెడ్డి, విజయలక్ష్మి, సంధ్య, లోకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.






## వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా 20 వ వార్షికోత్సవ వేడుకలు

### ఒక్కో మెట్టు ఎక్కుతూ 20 వసంతాల వేడుకలు జరుపుకున్న వాణి వివేకానంద విద్యాలయం

వైరా టౌన్ జనవరి 10 (ప్రభాతవార్త)

వైరా నియోజక వర్గ కేంద్రం లో 20 సంవత్సరాల క్రితం భవిషత్ తరాలకు నాణ్యమైన విద్య నేర్పాలన్న సంకల్పం తో ప్రవేట్ స్థలాన్ని లీజు కు తీసుకుని. రేకుల షెడ్లలో పాఠశాలగా అవతరించిన వాణి వివేకానంద విద్యాలయం. అనేక ఆటుపోట్లను తట్టుకుని వైరా ప్రాంతం లో మేటి పాఠశాలల్లో ఒకటిగా ఎదిగి 20 వసంతాల ను దిగ్విజయంగా జరుపుకున్నది. శుక్రవారం రాత్రి పాఠశాల ఆవరణలో జరిగిన 20 వ వార్షికోత్సవ సభలో పాఠశాల ప్రిన్సిపాల్ చుండూరు వాణి పాఠశాల 20 సంవత్సరాల ప్రగతి నివేదికను క్లుప్తంగా వివరించారు. అనంతరం జరిగిన సభలో అతిధులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ విద్యా రంగం నేడు తీవ్రమైన పోటీ ని ఎదుర్కొంటుందని, పోటీలో నిలబడగల సత్తా ఉంటేనే మనగలిగిన పరిస్థితి ఉందని అన్నారు. ప్రవేటు విద్యా సంస్థలు చాలా వరకు పోటీలో నిలవలేక ఆర్థికంగా నిలదొక్కుకోలేక కనుమరుగైన విషయం తెలియంది కాదన్నారు. అందుకు కారణం ప్రవేట్ లోనే కార్పోరేట్ విద్యా సంస్థలు వెలసి చిన్న సంస్థలను మింగేస్తున్నాయని అన్నారు.ఏమైనా వాణి వివేకానంద విద్యాలయం ప్రిన్సిపాల్ చుండూరు వాణి,కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరరావు ల ఉక్కు సంకల్పమే ఆకర్షణీయమైన స్వంత భవనాలలో వందలాది మంది విద్యార్థుల తో, ఉత్తమ ర్యాంకులతో,నూటికి నూరు శాతం ఫలితాల సాధనతో వైరా ప్రాంత విద్యార్థుల తల్లి దండ్రుల మనసు గెలుచుకోవటమే 20 సంవత్సరాల వేడుకలను ప్రతిబింబిస్తున్నాయని వక్తలు అభినందించారు. సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ,మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టి పి సి సి కార్యదర్శి కట్లా రంగారావు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మధు విద్యాలయ సంస్థల ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు, సీనియర్ జర్నలిస్ట్ పారుపల్లి కృష్ణారావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, అయ్యప్ప స్వామి దేవాలయ నిర్వాహకులు రంగా జనార్ధన్ రావు, లింగన్నపాలెం సర్పంచ్ చెంగల పరుశురాముడు తదితరులు పాల్గొన్నారు . అనంతరం పాఠశాల విద్యార్థులతో ప్రముఖ గాయని బేగం, డ్యాన్స్ మాస్టర్ వేల్పుల కిరణ్ , గౌతమ్, ఆర్కె, జుంజుపల్లి జనార్ధన్,సాయికుమార్ ల సారధ్యం లో సాంస్కృతిక ప్రదర్శనలు అలరించినవి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు

### ఐదో వార్డ్ లో ఉత్సాహంగా ముగ్గుల వేసిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

వైరా టౌన్ జనవరి 10 (ప్రభాతవార్త)

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఐదో వార్డులో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొని సందడి చేశారు. ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ముగ్గుల పోటీల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిలు ఆర్యవైశ్య కళ్యాణ మండపం మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, వైరా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు విచ్చేశారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా రంగవల్లికలు నిలుస్తాయని రంగవల్లులు మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను కూడా వెలికి తీస్తాయని అన్నారు.సంస్కృతి సాంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయని నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ జాతీయ సమైక్యతను అనుసరిస్తూ మన సాంప్రదాయాలను గౌరవించు పోవడం కోసమే ఈ ముగ్గుల పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతిని పర్సా నందిని 3000 రూపాయలు ద్వితీయ బహుమతి జి లీలావతి 2000 రూపాయలు తృతీయ బహుమతి అనిత 1000 రూపాయల లను గెలుచుకున్నారు. కన్సోలేషన్ బహుమతులు 10 మందిమహిళలకు అందించారు.ప్రోత్సాహక బహుమతులు కూడా అందించారు ఈ ముగ్గులు పోటీల్లో 53 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ బహుమతి ప్రధానోత్సవం లో క్లబ్ కోశాధికారి గద్దె నీరజ, నూకల శ్రీనివాసరావు,నూకల ప్రసాద్ రావు, మిట్టపల్లి సత్యం బాబు,వజ్జినే పల్లి చక్రవర్తి, ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు మడిపల్లి నల్లగొండ నాని మిట్టపల్లి సుధారాణి,కొదుమూరు భాగ్యలక్ష్మి ్మ, రాయల అన్నపూర్ణ, బొగ్గవరపు సునీత,న్యాయ నిర్ణేతలుగా రంగా వాసవి, రాయపూడి రజిని, సుగ్గల మాధవి, మిట్టపల్లి మహాలక్ష్మి ్మ నిర్వహించారు.



# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం....



**సత్తుపల్లి జనవరి 10 ప్రభాతవార్త:**

పేదల ఆకలి తీర్చడమే ధ్యేయంగా చేపట్టిన హంగర్ సర్వీస్ ఫారోత్స వాల్లో భాగంగా సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా 150 మందిపేదలకు సత్తుపల్లి పోస్ట్ ఆఫీస్ వద్ద శనివారం అన్నదానం నిర్వహించారు. ఏడవ రోజు కార్యక్రమంలో లయన్ గంద్ర సోమిరెడ్డి , పెనుగొండ రమేష్ రమణ పసుమర్తి గోపాలరావు, సలీం ,గార్లపాటి సత్యనారాయణ ,, చింతలపాటి శ్రీనివాసరావు ,, విజయ సారథి రెడ్డి , వలి , చల్లగుండ్ల అప్పారావు, గట్టే వాసుపాల్గొన్నారు.ప్రైవేట్ స్కూల్స్ సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వర రావు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే స్వామి వివేకానంద ఆదర్శాన్ని విశ్వసిస్తూ లయన్స్ క్లబ్ హంగర్ వీక్ ప్రోగ్రాం నిర్వహించటం అభినందనీయం అన్నారు.

# మదర్ తెరిసా టెక్నో స్కూల్లో సంక్రాంతి సంబరాలు....

**- పిల్లలతో కలిసి ఆడి పాడిన ఎమ్మెల్యే..**

**సత్తుపల్లి జనవరి 10 ప్రభాతవార్త :**





హిందువుల సంప్రదాయ పండగల్లో ప్రధానమైన పండుగ సంక్రాంతి. ఈ పండుగమూడు రోజులు జరుపుకునే సంక్రాంతి పండుగ పర్వదినాన్ని ముందుగానే సత్తుపల్లి మదర్ తెరిసా టెక్నో స్కూల్ పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం హాజరై ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా సంక్రాంతికి ముందు సాంప్రదాయబద్ధంగా ఇంటి ముందు వేసుకునిభోగి మంటలు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోగిమంట వేసుకొని పిల్లలతో ఆటపాటలతో కలిసి కోలాటం ఆడి ఆనందంగా సరదాగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు గడిపి పిల్లల్ని సంతృప్తి పరిచారు. హరిదాసు వేష ధారణ లో ఉన్న చిన్నారులను ఎమ్మెల్యే అభినందించారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని తల్లిదండ్రులతో చక్కగా గడుపుకోవాలని, పిల్లలు మంచిగా ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, పండుగ సెలవుల్లో పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని, ఈ సందర్భంగా నియోజకవర్గ లోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలయాజమాన్యంకో ప్రిన్సిపాల్కుఉపాధ్యాయులకు స్టాపుకు ప్రజలకు సంక్రాంతి పండుగ పర్వదిన శుభాకాంక్షలు ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మదర్ తెరిసా టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ నాయుడు వెంకటేశ్వరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజులా రాణి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

# ఫాన్సీ దుకాణాలు తనిఖీ చేసిన ఫారెస్ట్ అధికారులు....

**- చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు..**

**సత్తుపల్లి జనవరి 10 ప్రభాతవార్త :**




మూగజీవాలకు, మనుషులకు, పక్షులకు ప్రాణహాని కల్పించే చైనా మాంజా గాలిపటం ఆడించే దారాలు అమ్మినట్లయితే వన్యప్రాణి చట్టం కింద కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫారెస్ట్ శాఖ అధికారులు దుకాణదారులను హెచ్చరిస్తున్నారు. ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రం సింగ్ ఆదేశాలు మేరకు ఫారెస్ట్ రేంజ్ అధికారి స్నేహలత పర్యవేక్షణలో సత్తుపల్లి పట్టణంలోని ఫారెస్ట్ సెక్షన్ అధికారులు నరసింహం, నాగరాజు, బీట్ అధికారులు చెన్నకేశవరెడ్డి, శ్రీనివాస్, లు సత్తుపల్లి పట్టణంలోని శనివారం ఫ్యాన్సీ దుకాణాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పిల్లలు పెద్దలు సైతం వయోభేదం లేకుండాసరదాగా గాలిపటాలు ఎగరవేసే సందర్భాల్లో ఈ చైనా మాంజా దారాన్ని కట్టి ఎగరవేసే సందర్భాల్లో ఆకాశంలో ఎగిరే పక్షులకు గాని, భూమ్మీద నడిచే మూగజీవాలు, మనుషులకు గాని ఈ దారాల వల్ల ప్రమాదం పొంచి ఉన్న దృష్ట్యా వీటిని దుకాణదారులు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫారెస్ట్ అధికారులు తనిఖీలు చేసిన దుకాణదారులను హెచ్చరించారు. పట్టణంలోని ఫ్యాన్సీ దుకాణాలు తనిఖీలు చేయగా ఎక్కడ చైనామాంజా దారాలు కనిపించలేదని ఫారెస్ట్ అధికారులు ప్రభాతవార్తకు తెలిపారు.

# సత్తుపల్లి మున్సిపల్ ఎలక్షన్‌లో కాషాయ జండా ఎగరవేస్తాం..

**- జిల్లా బిజెపి నేతలు గుత్తా, నంబూరి**



**సత్తుపల్లి జనవరి 10 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తుపల్లి గడ్డపై కాషాయి జెండా ఎగరవేస్తామని బిజెపి నేతలు ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బాణావత్ విజయ్ అధ్యక్షతన శనివారంసత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గుత్తా వెంకటేశ్వరరావు, బిజెపి పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, మాట్లాడుతూ, మొన్న జరిగిన పంచాయితీ ఎన్నికలలో రాష్ట్రంలో బిజెపి వందలాది సర్పంచులను, అత్యధిసంఖ్యలో వార్డు మెంబర్లను కైవసం చేసుకుందన్నారు. అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎలక్షన్ లో మున్సిపాలిటీలను గెలుచుకుంటామని, సత్తుపల్లి మున్సిపల్ ఎలక్షన్ లో కూడా కాషాయ జెండా ఎగరటం ఖాయమని, ,ప్రజలు బిజెపికి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని, బిజెపి శ్రేణులు ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి మున్సిపాలిటీ సమస్యలపై నిరంతరంగా బిజెపి పోరాటం చేసిందని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సత్తుపల్లి మున్సిపాలిటీకి వందల కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, కేవలం కేంద్రం ఇచ్చిన డబ్బులతోనే మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులునడుస్తున్నాయని వారన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ ఓటర్లు బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఇవి రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, భాస్కర్ణి వీరంరాజు, జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ పర్సా రాంబాబు, జిల్లా నాయకులు పడగల మధుసూదన్ రావు, సీనియర్ నాయకులు షేక్ రహమతుల్లా, మన్నెం నరసింహా మూర్తి, మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మంద శివ, కార్తీక్ , చీకటి వసంతరావు, సాయి, సందీప్ ,మెరుగు శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు...

**- కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ 42 లక్షలు**

**- చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే**

**సత్తుపల్లి జనవరి 10 ప్రభాతవార్త:**



ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర టిపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ లోని 23 వార్డులలో 42 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్షి ్మ షాదీ ముబారక్ కింద మంజూరైన 42 లక్షల 4872 రూపాయల విలువైన చెక్కులను శనివారం ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాల్సిన ప్రభుత్వ పథకాలను అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందంజలో ఉందని ఇలాంటి పథకాలు ఇంకా మరెన్నో మీరు లబ్ధి పొందాలంటే ఈ ప్రభుత్వాన్ని రానున్న మున్సిపల్ఎన్నికల్లో దీవించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. మున్సిపాలిటీలోని 23 వార్డులలో ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ చెక్కులను ఇంటింటికి వెళ్లి వారి కుటుంబాలను మర్యాద పూర్వకంగా పలకరించి వారి బాగోగులు తెలుసుకొని వారికి మంజూరైన చెక్కులను అందించి ప్రభుత్వ పథకాలు వారికి వివరించి త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లబ్ధిదారులను ప్రజలను కోరారు. ఉదయం నుంచి చెక్కులు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే దాదాపు 6 గంటలకు పైగా ఈ కార్యక్రమం కొనసాగించి అందరికీ ఇంటింటికి వెళ్లికలుసుకొని చెక్కులు ఇచ్చి లబ్ధిదారులు అందరూ ఇంటికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందును సంక్రాంతి పండక్కు ఇంటికి వచ్చిన ఆడపడుచు లాగా చిరునవ్వులతో స్వాగతం పలికేకొందరుమహిళలుహారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మాజీ డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, చల్లగుండ్ల నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్ కంటే నాగలక్షి ్మ, దూదిపాల రాంబాబు, ఎండి కమల భాష, పింగళి శామ్యూల్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు. కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే...మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు నగర్ కాలనీలో గత కొంతకాలం నుంచి బస్సు షెల్టర్, కమ్యూనిటీ ఆలు కొరకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లడంతో ఎట్టకేలకు శనివారం కమ్యూనిటీ హాలు, బస్సు షెల్టర్ నిర్మాణాలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, జే వి ఆర్ ప్రాజెక్ట్ అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్, తాసిల్దార్ పున్నంసత్యనారాయణ, సివిల్ ఎస్సీ రవికుమార్, ఐఎన్టీయూసీ నాయకులు కోటేష్, అధికారులు అనధికారులు హాజరయ్యారు.



## నేడు నెల నెలా ఉచిత వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోండి

### ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడి

<u>*నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*</u>

ఈ నెల 11వ తేదీన అమరజీవి నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు జరుగునున్న 37వ నెల నెలా ఉచిత వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని రావెళ్ల



సత్యనారాయణ భవనం నందు స్థానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిభిరంలో బీపీ, షుగర్, మూర్ఛ (ఫిట్స్), తలనొప్పి, మూత్రపిండాల వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిభిరంలో డాక్టర్ డాక్టర్ రావెళ్ల రంజిత్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ అడపా జయశ్రీ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆప్తాలజీ (నేత్ర వైద్య నిపుణులు) రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ, షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. డాక్టర్ జయశ్రీ కంటి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిభిరం జరుగుతుందని, ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని ఆయన చెప్పారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటు లోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి ప్రతి ఇంటి పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

### మండల కాంగ్రెస్ ఇన్చార్జ్ వల్లూరు భద్రారెడ్డి పిలుపు

<u>*నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*</u>

టీపీసీసీ, డీసీసీ, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ నుంచి నేలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నేలకొండపల్లి మండల ఇన్చార్జ్ వల్లూరు భద్రారెడ్డి పిలుపు నిచ్చారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో ప్రతి ఇంటి పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆయన చెప్పారు. శనివారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ ఇన్చార్జ్ వల్లూరు భద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ జెండా పండుగ ముఖ్య ఉద్దేశంను వివరించి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల ఇన్చార్జిలుగా వల్లూరు భద్రారెడ్డి, జెర్రిపోతుల అంజనీ, రాయబారపు కవిరాజులను నియమించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా వల్లూరు భద్రారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, జిల్లా కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్ లు మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, కోపరేటివ్ మాజీ డైరెక్టర్ మైసా శంకర్, బ్లాక్ కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు, జెర్రిపోతుల సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు తోట వాసు, రాయపూడి రోహిత్, కోడి రెక్కల వినోద్, నాయకులు కూరాకుల నాగేశ్వరరావు, కాసాని లింగయ్య, గుండా బ్రహ్మ, కడియాల నరేష్, కాసాని సతీష్, కొమరబోయిన సీతారాములు, మాజీ ఉపసర్పంచ్ లు లక్కం ఏడుకొండలు, చిన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత

<u>*నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*</u>

సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని కొరట్లగూడెం గ్రామం లోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం ఆవరణ నందు శనివారం వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షులు దోసపాటి కల్పన అధ్యక్షతన సంక్రాంతి ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి రంగవల్లిగా ముగ్గుల పోటీలు జరిపారు. ఈ పోటీల కార్యక్రమానికి సంతూర్ సౌజన్యంతో ఉదయసాయి ఏజెన్సీ ప్రొప్రైటర్ మాటూరి సుబ్రహ్మణ్యం వారు ప్రొడక్ట్స్ అందజేశారు. ఈ



ముగ్గుల పోటీలలో 65 మంది మహిళలు, నేలకొండపల్లి వసుంధర ఒకేషనల్ కళాశాల కు చెందిన 15 మంది విద్యార్థులు మొత్తం 80 మంది ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలుగా ఎంపికైన వారిలో ప్రథమ బహుమతిని ఆర్.సుస్మితారాణికి ముఖ్య అతిథి వాసవి క్లబ్ఇంటర్నేషనల్ కార్పొరేటివ్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ రేగురి హనుమంతరావు, న్యాయ నిర్ణీత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ అడ్వకేట్ కొత్త వెంకటేశ్వరరావు అందజేశారు. అలాగే, ద్వితీయ బహుమతిని పి.భవాని ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గోళ్ళ రాధాకృష్ణమూర్తి, తృతీయ బహుమతిని టి.రోజాకు ఏఎస్ఐ మల్లయ్య, జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి, కొరట్లగూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి చేతుల మీదగా అందజేశారు. ముగ్గుల పోటీ కన్సోలేషన్ బహుమతులను 10 రీజియన్ చైర్మన్ గోళ్ళ నరసింహారావు, జోన్ చైర్మన్ డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, పాస్ట్ ప్రెసిడెంట్స్ బోనగిరి రామశేషయ్య, దోసపాటి చంద్రశేఖర్, కొత్త కరుణ, తెల్లాకుల అశోక్, జయశ్రీ, కొత్త నవ్య, షరాబు పవన్, అత్తులూరి నాగలక్ష్మి ్మ, కురువెల్ల స్వాతి, దేవరశెట్టి స్రవంతి, దోసపాటి కళ్యాణి, చేతుల మీదగా అందజేశారు. అలాగే, ముగ్గుల పోటీలలో పాల్గొన్న మరో 67 మంది మహిళలకు సంతూర్ ప్రొడక్ట్స్ ను ఆ కంపెనీ ఆఫీసర్స్, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి సుబ్బయ్య, వార్డ్ మెంబర్స్ వసుంధర కాలేజ్ టీచర్స్, ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తదితరుల చేతుల మీదుగా అందజేశారు. ఈ ముగ్గుల పోటీనీ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ చారుగుల్ల శ్రీనివాస్, అంతర్జాతీయ అధ్యక్షులు సిద్ధ సూర్యప్రకాష్ ఫోన్ ద్వారా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహణ

<u>*కూసుమంచి, జనవరి 10 (ప్రభాతవార్త) :*</u>

కూసుమంచి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమం ను గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండా కృష్ణవేణి ,మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ గుండా స్రవంతి, ఐదవ వార్డు సభ్యులు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్ పర్యవేక్షి ంచారు. ఈసందర్భంగా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని కూసుమంచి మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు.మండల కేంద్రంలో బిజెపి జిల్లా నాయకులు, వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఏవో వాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ ముగ్గుల పోటీలకి ఆమె న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏవో వాణి మాట్లాడుతూ మహిళలు,యువతులు ఈ ముగ్గుల పోటీలో పాల్గొని వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయన్నారు. పోటీలో పాల్గొని రంగులతో తీర్చిదిద్దిన రంగవల్లులను స్థానిక సర్పంచ్ కృష్ణవేణి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్రం అధ్యాపకురాలు డాక్టర్.గుండా స్రవంతితో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ రంగవల్లులను అద్భుతంగా తీర్చిదిద్దారని చెప్పారు.తుదపరి మొదటి,ద్వితీయ,తృతీయ విజేతలను ఎంపిక చేశారు.అనంతరం విజేతలు మొదటి బహుమతి ఎలగందుల నజీమ, ద్వితీయ బహుమతి కంది నాగమణి,తృతీయ బహుమతి సంద్ర పుష్పలతకి ఆమె బహుమతులు అందజేశారు.అదే విధంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ గుండా ఉపేందర్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వార్డు సభ్యులు మంద నవ్య,బిజెపి నాయకు మంద చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.






## గ్రామ స్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయండి

### మండల బిజెపి ప్రభారీ జ్వాలా నర్సింహారావు వెల్లడి

<u>*నేలకొండపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*</u>

గ్రామాల లోని బూత్ స్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని నేలకొండపల్లి మండల బిజెపి ప్రభారీ జ్వాలా నర్సింహారావు వెల్లడించారు. శనివారం భైరవునిపల్లి గ్రామం నందు నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన మండల పార్టీ సమావేశం జరిగింది.



ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రభారీ జ్వాలా నర్సింహారావు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణం పై దృష్టి పెట్టాలని ఆయన చెప్పారు. పార్టీ నిర్మాణ పటిష్టానికి ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో కృషి చేసే విధంగా నాయకులు భాద్యత తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన పై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆయన చెప్పారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో పని చేసిన్నపుడే నాయకుడిగా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణా రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రానున్నదని చెప్పారు. రాబోయే రోజుల్లో మండల బిజెపి అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని, దాంట్లో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు యువత పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతున్నారని, యువత బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పాలేరు ఇంచార్జ్ నున్నా రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి మల్లె బోయిన గోవిందరావు, సీనియర్ నాయకులు భువనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కోటి హనుమంతరావు, మండల నాయకులు, గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్, కాళంగి వెంకటేశ్వర్లు, లింగనబోయిన వెంకటేశ్వర్లు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, కొండా హర్షవర్ధన్, గెల్లా నాగసాయి, సురేష్, కొదమగండ్ల స్వామిదాస్, రామారావు, బానోత్ శ్రీనివాసరావు, కట్టా అప్పారావు, జోగుపర్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ గ్రామస్తులు

<u>*కారేపల్లి జనవరి 10 ప్రభాతవార్త*</u>

సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన కుర్ర సీతమ్మ శనివారం అనారోగ్యంతో మృతిచెందగా మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ వార్డు సభ్యులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులైన కుర్ర శ్రీనివాస్ నర్మద లను భరోసా కల్పిస్తూ ఓదార్చారు. సంతాపం తెలిపిన వారిలో కిలారి అప్పారావు లక్షి ్మ బానోత్ కోటేష్ అజ్మీర రవి లాలు వార్డు సభ్యులు శారద రామకోటయ్య అంగన్వాడీ టీచర్ తుమ్మలపల్లి అనంతమ్మ వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు ఉన్నారు.



# అలనాటి సంబరాల..సందడేది.

### కనుమరుగవుతున్న సంక్రాంతి శోభ.
### జాడ లేని హరిదాసులు..
### తగ్గిపోతున్న గంగిరెద్దులు.

ఏన్కూరు,జనవరి 10, ప్రభాతవార్త :

సంక్రాంతి పండగ వస్తుందంటే సందడి కనిపించేది.ప్రస్తుతం చూద్దాం అన్నా అలాంటి సంప్రదాయాలు ఎక్కడ కనిపించడం లేదు..నేటి ఆధునిక యుగం లో పాశ్చాత్య పోకడలకు అలవాటు పడిన ప్రజలు పాతతరం..అచ్చతెలుగు సంస్కృతి..సాంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు.మొదటి పండగ శో భకి చాలా ప్రత్యేకత ఉంది.గోదావరి ధనుర్మాస వ్రతం ఆచరించి శ్రీ రంగ నాథ స్వామితో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని..దానికి సంకేతంగా నే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతున్నారు.అందుకే సంప్రదాయ ముగా భోగి పండుగను జరుపుకుంటారు.భోగి పండుగ రోజున తెల్లవారు జా మునే నిద్రలేచి..ఇంట్లో ఉన్న పాత సామాన్లు..కర్రలను వేసి మంట పెడతారు. భోగి మంటల అనంతరం తైలంగాభ్యన స్నానం చేసి కొత్తబట్టలు ధరించి దే వుడిని పూజిస్తూ నైవేద్య ము పెడతారు.సాయంత్రం పిల్లలు మీద భోగి పండ్లు..సెనగలు..పూలు అక్షి ంతలతో ఆశీర్వదిస్తారు.ఇలా చేయడం వలన నూ తన సూర్యకాంతితో పిల్లల కు బుద్ధి వికాసం..ఆరోగ్యం.జరుగుతుందని పెద్ద లు భావిస్తారు.రెండవ రోజు పండుగ..సంక్రాంతి..ఉత్తరాయాన పుణ్యా కాల మైన సంక్రాంతి అంటే..సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజు..ఆనాటితో దక్షి ణాయాన ముగిసి..ఉ త్తరాయణం ప్రారంభమవుతుంది.ఇది మహాపుణ్య కాలమని..ఈ సమయంలో మరణించేవారు స్వర్గానికి వెళ్తారని భావిస్తూ పి తృ దేవతలకు తర్పణం చేయడం..దానం చేయడం సంప్రదాయంగా ఎంచు కుంటారు.అంతేగాక ఎల్ల కాలం సుమంగళిగా ఉండాలని మహిళలు సుగంధి ద్రవ్యాలను దానం చేస్తారు.సంక్రాంతి రోజు చిన్నవారు..పెద్దలకు దండం పెట్టి ఆశీర్వాదం పొందడం వలన మొక్కులు పండుగ అని కూడా పిలుస్తారు.ఇక మూడోవ రోజు జరుపు కునేది కర్షకులకు..రైతులకు ప్రీతి పాత్రమైన కనుమ.. కనుమ..సంక్రాంతి ఆ నందాన్ని పశుపక్షాదులు కూడా పొందాలన్న ఉద్దేశంతో కనుము రోజున వాటికి పూజ చేస్తారు.హరిదాసు..నీ జాడ ఎక్కడ..హరిలో రంగ హరి..శ్రీముద్ర రామణ గోవిందా హరి..అంటూ భక్తి రస సంప్రదాయాల తో రాగ యుక్తంగా పాట పాడుతూ..గజ్జలు కట్టిన కాళ్లతో లయబద్ధంగా చిందులు వేస్తూ సంక్రాంతి మాసంలో పల్లె వాకిట పలకరించే హరిదాసులంటే తె లుగు నాట తెలియని వారు ఉండరు.ఇది ఒకప్పటి మాట..కానీ నేటి తరాని కి వీరి గురించి లోగడ మనకు హరిదాసులు ఉండేవారని తెలుసా అంటూ వి వరించాల్సిన పరిస్థితి ప్రస్తుతం నెలకొంది.జోష్ తగ్గిపోతుందా ఒకప్పుడు సం క్రాంతి వచ్చిందంటే చాలు ఇళ్ల ముందు తెల్లారే సరికి హరిదాసులు దర్శనమి చ్చేవారు.కీర్తనలు ఆలకిస్తూ..జనాలను ఆనందపరిచేవారు.తంబోరా..భజన చెక్కలు..మెడలో దండ..కాళ్లకు గజ్జలు..తలపై అక్షయపాత్ర పెట్టుకొని సిని మాలలో నారదునిగా కనిపించేవారు.హరిదాసులు తమ తంబురాను వాయి స్తూ..చేతిలోని చెక్కలతో భజన చేస్తూ ఇంటింటికి తిరుగుతూ కీర్తనలకు నా ట్యం చేసేవారు.సంక్రాంతి అంటే..పల్లెల్లో ఎక్కువగా కనిపించేది..గంగిరెద్దుల సందడే..పల్లె గ్రామాలలో కూడా సంక్రాంతి వారం రోజులు ముందు నుండి గం గిరెద్దులు వారి సందడి చాలా ఎక్కువగా ఉండేది.మారుతున్న సమాజంతో పాటు ప్రజలు కూడా బిజీ కావడంతో సంక్రాంతి సందడి ఏమి కనిపించడం లే దు.గంగిరెద్దుల వారి చప్పుడులే కనిపించడం లేదు.అప్పట్లో పెద్దలు అందరూ వారిని ఎంతో ఆప్యాయతంగా దానాలతో ఇచ్చి పంపించేవారు.గంగిరెద్దుల వారి హంగులు..శృతి..సన్నాయి బూర..డోలు..చేతిలో కంచుతో చేయబడిన చిన్న చే తిగంట..వేషధారణలో నెత్తికి రంగుల తలగుడ్డ..మూతి మీద కోరమీ సాలు..చెవులకు కమ్మల జోడు..వారు వీరు ఇచ్చిన పాతకోటు..భుజం మీద కండు వా..చేతికి వెండి మురుగులు.. నుదుటన పంగనామంతో పంచకట్టు క ట్టి ఆకర్షణీయంగా తయారవుతారు.గంగిరెద్దులను చక్కగా అలంకరించి ఇం టింటికి తిప్పుతూ అయ్య గారికి దండం పెట్టు..అమ్మగారికి దండం పెట్టు ము నసబ్ గారికి దండం పెట్టు.కరణం గారికి దండం పెట్టు..రారా బసవన్నా..రా రా బసవన్నా అంటూ..యజమాని చెబుతుంటే..ఆగంగి రెద్దుల తల ఊపు తుంటే..ఆసంబరమే వేరు..గంగిరెద్దుల సందడి..డూడూ బసవన్నల విన్యా సాలతో..వివిధ భంగిమలలో నృత్యాలు చేస్తూ దానం స్వీకరిస్తారు.గంగిరెద్దు ల ఆటలు లేనిదే సంక్రాంతి పరిపూర్ణం కాదు..ఇంటింటికి వచ్చి బసవన్నలు చేసే విన్యాసాలను పెద్దలు పిల్లలను ఎంతగానో అలరిస్తాయి.గంగిరెద్దుల ఆ టలతో పల్లెలన్నీ కనుల పండుగగా ఉంటాయి.ఇంటిల్లిపాది చుట్టాలతో కళక ళ లాడుతూ సంబరాలు జరుపుకునేవారు.ప్రస్తుతం మాత్రం మారిన టెక్నాల జీతో ఫోన్లను చేత పట్టుకొని..పెద్దవారి నుండి చిన్నవారి వరకు వాటిలో నిమ గ్నమై పోవడం విచారకరమనే చెప్పొచ్చు.మానవ సంబంధాలకు విలువలను ఇస్తూ సాంప్రదాయ కళలను..కులవృత్తులను కాపాడవలసిన బాధ్యతా ప్రతి ఒక్కరిపై ఉంది.





## ఉషోదయ పాఠశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు.

ఏన్కూరు,జనవరి 10, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన ఏనుకూరులోని ఉషోదయ పాఠశాలలో సంక్రాంతి సంబ రాలుఅంబరాన్నంటాయి.శనివారం పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రక టించడంతో చివరి రోజున ఉపాధ్యాయులు..విద్యార్థులు అంతా కలిసి ముం దస్తుగా భోగి..సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.భోగి..స ంక్రాంతి..కనుమ సంబరాలు పాఠశాలలో హోరెత్తాయి.పాఠశాల ప్రాంగణం నిండా ముగ్గులతో రణాలు..కనువిందు చేశాయి.విద్యార్థులు భోగి మంటలు వేసి సందడి చేయ గా..చిన్నారులకు భోగిపండ్లు వేదిక సంప్రదాయంగా సిద్ధంగా నిర్వహించారు. బొమ్మల కొలువులో చిన్నారులు హుషారుగా గడిపారు.పాఠశాలలో ప్రాంగణ ములో రంగవల్లులతో అందంగా బాలికలకు ముగ్గులు పోటీలు నిర్వహించా రు.విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.పాఠశా లలో సంక్రాంతికి సంబంధించిన ముగ్గులు వేసి అందరినీ అబ్బురపరిచారు. ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులు వేసి భోగిమంటలు వెలిగించి.. పాలు పొంగలించి సంప్రదాయాలను గుర్తు చేశారు.చిరు ధాన్యాలతో రంగురంగుల ముగ్గులు వేసి విద్యార్థుల సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. రసంప్రదాయ తెలుగింటి పిండి వంటలు తయారు చేసి అందరికీ పంచి ఆత్మీ య ఆనందాన్ని కలుగజేశారు.చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో కలియ తిరుగుతూ హుషారుగా గడిపారు.చెరుకు గడలు మామిడి తోరణాలతో పా ఠశాల ఆవరణమంతా అలంకరించి సంక్రాంతి సంబరాలను నయనానందక రంగా నిర్వహించారు.తెలుగు జానపదగేయాలకు విద్యార్థులు వేసిన నృత్యా లు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమాలతో పాఠశాలలో పండుగ వాతావరణ ము నెలకొంది.ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సంక్రాంతి ప్రాముఖ్యతను చాటుతూ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠ శాల ప్రిన్సిపాల్ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..తెలుగు వారి పెద్ద పండు గ సంక్రాంతి సంబరాలను మూడు రోజులు పాటు నిర్వహించుకోవడం జరు గుతుందని..భోగి మంటలు..అందరి జీవితాలలో నూతన ఉషస్సులను నిం పు తున్నాయని..సంక్రాంతి సంబరాలు తెలుగు వారి సంస్కృతి సాంప్రదా యాలను పరిరక్షి స్తున్నాయని ఆయన అన్నారు.మూడు రోజులు పాటు ని ర్వహించే ఏకైక పర్వదినం సంక్రాంతి అందరి జీవితాలలో కొత్త వెలుగులు నిం పుతుందని..ప్రకృతి పరంగా కాలగమనం దక్షి ణాయనం నుంచి ఉత్త రాయణ ము వరకు ప్రయాణిస్తూ సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి నూత న కాంతుల ను అందించే ప్రస్థానం నవ ఉషస్సులను నింపుతుందని ఆయన తెలిపారు. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు రావడంతో విద్యార్థులుపా ఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకోగా ఉపాధ్యాయులు..వి ద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,నరసింహా రావు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో ప్రభుత్వం సొసైటీలను పునరుద్ధరించాలి

### అర్హులైన వృత్తి కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలి
### న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలి
### జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు బోడ పట్ల సుదర్శన్,
### ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్

కామేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:

ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం సొసైటీలను పునరుద్ధరించాలని జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు బోడ పట్ల సుదర్శన్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్, మండల అధ్యక్షులు ముత్యం రామకృ,



మండల ఉపాధ్యక్షులు మట్ట ఉప్పల య్య డిమాండ్ చేశారు.నూతన సంవత్స రాన్ని పురస్కరించుకొని జిల్లా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందిం చిన క్యాలెండర్ ను మండల కేంద్రమైన కామేపల్లి లో శనివారం లాంఛనంగా ఆవిష్కరించారు.అనంతరం వారు ప్రసం గించారు.కల్లుగీత కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు.50 సంవత్సరాలు పైబడిన వృత్తి కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మం డల నాయకులు కేశ గాని శ్రీనివాస్ గౌడ్, కొండం రమేష్,జుజ్జురి సత్యనారాయణ, బంధం శ్రీను,దొంతి ఉపేందర్, బండి వెంకట్ గౌడ్,గాదె వెంకటనారాయణ, కేశ గాని నాగయ్య,మట్ట సరోజిని,మట్ట సాయితదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రాయిగూడెం లో ప్రజా బాట

### సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజా బాట కార్యక్రమం దోహదం
### కొత్త లింగాల ఏ ఈ ఎన్.శ్రీనివాసులు

కామేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం రుక్కి తండ పంచా యతీ పరిధిలోని రాయిగూడెం గ్రామంలో సర్పంచ్ గుగులోత్ రమాదేవి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ప్రజా బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ సమస్యలు ఉంటే తెలియజేయా లని కోరారు.రైతులు వ్యవసాయం కోసం ఉపయోగించే మోటార్స్ కు తగిన లోడ్స్ తో ట్రాన్ఫర్మార్లు ఉన్నాయో లేవో తెలియజే యాలని సూచించారు.అధిక లోడ్ వలన ట్రాన్స్ఫర్మర్స్ లో విద్యుత్ సమస్య తలెత్త కుండానే రైతులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని,వ్యవసాయ,గృహ వినియోగ దారులు సమస్యలు ఉంటే తెలియజేయా లని కోరారు.విద్యుత్ సిబ్బంది అందుబా టులో ఉంటారని తెలిపారు.విద్యుత్ శా ఖ ప్రజా బాట కార్యక్రమం ప్రాధాన్యతను కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి.సాంబయ్య,విద్యుత్ శాఖ సి బ్బంది కే.నరసింహారావు.వి.మధు,హెచ్. భద్రు,సురేష్,నాగరాజు,పంచాయతీ సి బ్బంది,గ్రామ ప్రజలు,రైతులు పాల్గొన్నారు.



# 18న సిపిఐ వందేళ్ల సభను జయప్రదం చేయండి.. దొండపాటి

*కొణిజర్ల జనవరి 10 ప్రభాత వార్త:*

ఈ నెల 18వ తారీకు ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల మహా బహిరంగ సభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్, జిల్లా నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు




శనివారం రాత్రి గోపారం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్యన ఒకే రంగు ఒకే జెండా ఒకే గుర్తుతో వంద సంవత్సరాల చారిత్రకమైన చరిత్రను చాటిన ఏకైక పార్టీ సిపిఐ అని వారు తెలిపారు. ప్రజా పోరాటల్లో అనేకమంది అమరవీరులు త్యాగాలతో సాధించుకున్న అనేక హక్కులను పరిరక్షి ంచు కునేందుకు శతవసంతాల సభ వేదికగా ఉంటుందని వారు తెలిపారు. ఈ నెల 18వ తారీకున ఖమ్మం ఎర్రమయం కానున్నదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాతంగి బిక్షం, పిడియాల వెంకటి న, రసరావు యశోద, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు

# భారతీయ సాంప్రదాయ, సంస్కృతి పండుగ "సంక్రాంతి"..

## పారుపల్లి విజయలక్ష్మి "విజయ"లో ఘనంగా సంక్రాంతి సంబరాల వేడుకలు

*కొణిజర్ల జనవరి 10 ప్రభాత వార్త:*

మండల పరిధిలో విజయ ఇంజినీరింగ్ కాలేజిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం నాడు సంక్రాంతి సంబరాల పోస్టర్ ఆవిష్కరణతో పాటు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



విద్యార్థులు రంగురంగుల రంగోలీలు, సంప్రదాయ నృత్యాలు, గాలిపటాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భోగి మంటలను ఏర్పాటు చేసి సంక్రాంతి పండుగ ప్రత్యేకతను చాటేలా ప్రతిబింబించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్పర్సన్ పారుపల్లి విజయలక్షి ్మ మాట్లాడుతూ, విద్యార్థులు భారతీయ సంస్కృతి, సంప్రదాయ సంబరాలు పండుగ సంక్రాంతి అని, అట్టి విశిష్టను తెలుసుకుని వాటిని కొనసాగించడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య మాట్లాడుతూ, పండుగలు సమాజాన్ని ఏకం చేసే శక్తిని కలిగి ఉన్నాయని, విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆయేషా తారుణం మాట్లాడుతూ, సంక్రాంతి వేడుకలు విద్యార్థుల్లో బృందస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అభినందనలు తెలిపారు. కళాశాల సాంస్కృతిక క్లబ్ సభ్యులు శైలజ, అనుష, కావ్య, మోక్ష, సరయు సమన్వయంతో నిర్వహించగా, బోధనా సిబ్బంది రాజకుమారి, వీణ వాణి సంపూర్ణ సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు , ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా, డాక్టర్ పి. హరి ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు, కళాశాల



# బీఆర్ఎస్ పార్టీకి స్వామి నాయక్ రాజీనామా...

*తొర్రూరు జనవరి 09 ప్రభాతవార్త*

బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులు జాటోతు స్వామి నాయక్ బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు తన రాజీనామా లేఖను మాజీ మంత్రి దయాకర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు కు పంపించానని తెలిపారు ఈ సందర్భంగా స్వామి నాయక్ మాట్లాడుతూ గత దశాబ్దన్నర కాలంగా బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశానని ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో టీక్యా తండా, భోజ్యా తండాల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించడంలో ముందుండి పని చేశానని. మాజీ మంత్రి ఏ పని అప్పచెప్పిన తూచా తప్పకుండా కష్టపడి పనిచేసిన తగిన గుర్తింపు ఇవ్వలేదని వాపోయారు అంతేకాకుండా, తనకు అవకాశాలు కల్పించకుండా అన్యాయం చేశారని, మంత్రిగా ఉన్న సమయంలో దయాకర్ రావు తనకు ఏ పదవి ఇవ్వలేదని తెలిపారు. బిఆర్ఎస్ తో బంధం తెగిందని, త్వరలోనే తన రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు...



# హై లెవెల్ కల్వర్టను నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

*నెల్లికుదురు,జనవరి10,ప్రభాతవా*

రాజులకొత్తపల్లి గ్రామానికి రావడానికి మధ్యలో ఉన్న కల్వర్టు వర్షానికి ధ్వంసం కావడంతో,దాని స్థానంలో హై లెవెల్ కల్వర్టను తక్షణమే నిర్మించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కొండా జనార్దన్ రెడ్డి తో పాటు, బిఆర్ఎస్ గ్రామ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్కు వినతి పత్రం



అందించారు. శనివారం చెరువు కట్ట పునరుద్ధరణ పనులకు రాజులకొత్తపల్లికి వచ్చిన మహబూబాబాద్ ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం ఇచ్చిన అనంతరం రాజులకొత్తపల్లి గ్రామ సర్పంచ్ కొండ జనార్దన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తుళ్ళ వివేక్, గ్రామపార్టీ అధ్యక్షులు చీనూరు మధుకర్ మాట్లాడుతూ..... రాజులకొత్తపల్లి కల్వర్ట్ తెగడం వలన గ్రామ ప్రజలు, రైతులు, విద్యార్థుల రాక పోకలకి ఇబ్బంది గా ఉండటం తో పాటు వర్షాలు పడ్డప్పుడు నీరు రోడ్ పై నుండి ప్రవహించడం వలన రైతుల పంట నష్టం అవుత ఉంది కావున వెంటనే హై లెవెల్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలనీ కోరడం తో పాటు 2వ విడుత ఇందిరమ్మ ఇండ్లలో అయినా పార్టీ, కార్యకర్తలకి కాకుండా నిజమైన నిరు పేద కుటుంబాలకి లబ్ది జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు సభ్యులు దేగల రమేష్ బీజేపీ నాయకులు బొల్లంపెల్లి విజేందర్, రామచంద్రు, హరికృష్ణ, మహేష్ బిఆర్ఎస్ నాయకులు దేగల వెంకన్న, శీలం నగేష్, గజ్జెల సుందర్ జిలుకర వేణు, వాళ్లబోజు హరీష్, ఎండ్ షరీఫ్ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

## -- ఎంవిఐ కంచి వేణు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు భద్రతే ముఖ్యమని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ బ్లాక్ స్పాట్ తనిఖీ గుర్తింపు ప్రమాదాలు జరిగే ప్రాంతాలు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల వంటి ప్రధాన మార్గాల్లో హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు నేతృత్వంలో రోడ్లు భవనాలు అసిస్టెంట్ ఇంజనీర్ గుండెకారి కళ్యాణ్, హుజురాబాద్ పట్టణ ఎస్ఐ రాధా కిషన్ బ్లాక్ స్పాట్ తనిఖీ గుర్తింపు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాక్ స్పాట్ అనేది సుమారు 500 మీటర్ల పొడవున్న జాతీయ రహదారి ప్రాంతం అని, ఇక్కడ గత మూడు క్యాలెండర్ సంవత్సరాలలో కనీసం 5 ప్రమాదాలు సంభవించి ఉంటాయని తెలిపారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్

## అందరి సహకారంతో పంచాయితీ అభివృద్ధిపాత

## కమలాపురం సర్పంచ్ బాబురావు

*కారేపల్లి జనవరి 10 ప్రభాతవార్త*

సింగరేణి మండలం పాత కమలాపురం గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం గ్రామ సర్పంచ్ తేజావత్ బాబురావు పాలకవర్గ సభ్యులు పర్యవేక్షి ంచారు. పంచాయతీ పరిధిలోని తడిక మల్ల సుందర్ ఇంటి వద్ద నుండి కోట మైసమ్మ రోడ్డు వరకు సీసీ నిర్మాణం పూర్తి చేయడంతో పాటు రహదారికి ఇరువైపులా వీధి దీపాలు ఏర్పాటుచేసి పైపులైను మరమ్మత్తులు పూర్తి చేశారు. ఈ సందర్భముగా సర్పంచ్ మాట్లాడుతూ మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ తనకు ఇచ్చిన అవకాశాన్ని



వినియోగించుకుంటూ ఎమ్మెల్యే సహకారంతో రహదారులు ఇతర మోలిక సదుపాయాలకు నిధులు మంజూరయ్యేలా ప్రయత్నించినట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలు సహాయ సహకారాలతో ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బానోత్ స్వాతి 1వ వార్డు బానోత్ విజయ 3వ వార్డు బానోత్ రాంబాబు 6 వార్డు కోడిమల్ల అనూష పాత కమలాపురం నాయకులు మండల మాజీ రైతు బందు కన్వీనర్ గుగులోతు శ్రీను నాయక్ ఎంపీటీసీల మాజీ మండల అధ్యక్షుడు దారావత్ పాండ్యా నాయక్ మాజీ రైతుబంధు కాటిని రామారావు కొత్త తిరుపతయ్య తోటకూర వెంకటేశ్వర్లు పాత కమలాపురం యూత్ ఫోర్స్ సైన్యం మెంబర్స్ బానోతు శ్రవణ్ పొదిలా నరేష్ బాదావత్ లక్ష ్మణ్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా విక్రయంపై నిషేధం.. ఎస్ఐ సంధ్య.

*ఏన్కూరు,జనవరి 10, ప్రభాతవార్త:*

మండలంలో చైనా మంజాను నైలాన్..ప్లాస్టిక్ పూతతో తయారు చేసిన ప్రమా దకర మంజా వినియోగం..విక్రయాలపై నిషేధం అమలులో ఉందని ఏన్కూరు ఎస్ఐ.నారబోయిన సంధ్య తెలిపారు. ఈ సందర్భంగా విలేఖరులతో ఎస్ఐ. నారబోయిన సంధ్య మాట్లాడుతూ..నిషేధాన్ని ఉల్లంఘించి విక్రయించే వ్యా పారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తూ..చైనా మంజాను విక్రయించినా..వినియో గించినా..లేదా దాని వలన ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబం ధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరిం చారు. భోగి..సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని..మండల వ్యాప్తంగా స్థానిక పోలీస్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు ఆమె తెలి పారు. చైనా మంజా పర్యావరణానికి..హాని కలిగించడంతో పాటు ప్రజలు..వా హనదారులు. .పాదాచారులకు.. పక్షులకు ప్రాణా పాయం కలిగించే ప్రమాదం ఉందని ఆమె పేర్కొన్నారు. చైనా మంజా విక్రయాలు.. వినియోగంపై పర్యావర ణ పరిరక్షణ చట్టం..1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు ఆమె తె లిపారు. మండల పరిధిలో ఎక్కడా చైనా మంజావి క్రయాలు జరగకుండా కఠి న చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. చైనా మంజా పై నిషేధం ఉ న్నందున ఎవరైనా చైనా మంజాతో పతంగులు అమ్మిన..అట్టివారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా..ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలి పటాలు ఎగురవేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గాలి పటాలు ఎగుర వేసేవారు తప్పని సరిగా కరెంటు స్తంభాలకు దూరంగా..మైదానాలు వంటి సురక్షి తమైన ప్రదేశా లలోనే గాలి పటాలు ఎగుర వేయాలని ఆమె సూచించారు. అలాగే బిల్డింగుల పై నుంచి గాలిపటాలు ఎగుర వేసేవారు తగిన భద్రత చర్యలు పాటించి అ త్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆమె కోరారు. తల్లిదండ్రులు పిల్లల విష యంలో జాగ్రత్తగాఉండి సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణ రాష్ట్రం బకాయిల కుప్ప

**- ఆరు హామీలు, 420 వాగ్దాలను అమలు చేయిని రేవంత్ సర్కార్**

**- ఆయిల్ నిక్షేపాల కోసమే వెనుజులా పై దాడి**

**- ఓటర్లును తొలగించి బిజెపి గెలవాలని చూస్తోంది**



పాల్వంచ టౌన్,జనవరి 10(ప్రభాతవార్త ):

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెనిజులాలో ఉన్న నాణ్యమైన ఆయిల సంపదను దోపిడీ చేసే లక్ష్యంతోనే ఆ దేశ అధ్యక్షుడు పై దుర్మార్గమైన దాడి చేసి ఎత్తుకొచ్చారని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు భిన్నంగా వెనుజుల దేశ సార్వభౌమాధికారాన్ని కాలారాఛే విధంగా దాడికి పాల్పడటం,దుర్మార్గమైన చర్యని సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు శనివారం నాడు పాల్వంచ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ వెనిజులా డ్రగ్ సరఫరా చేస్తుందని సాకుతో ఆ దేశం పై దాడి చేశామని చెప్పటం ట్రంప్ టక్కరితనమని, ప్రపంచంలో ఎక్కడా దొరకని నాణ్యమైన ఆయిల్ వెనిజులాలో ఉందని దానిపై కన్నేసిన ట్రంప్ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు రంగారావు విమర్శించారు. అమెరికా చరిత్ర అంతా ఇలా దేశాల సార్వమాధికారాన్ని ధ్వంసం చేయటమేనని ఆయన విమర్శించారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తే భారత్ ఇంతవరకు ఈ విషయంపై స్పందించకపోవడం అన్యాయమైన విషయమని ఆయన ఆరోపించారు. మోడీ కూడా ట్రంపు ను సంతోష పెట్టలేదని పరోక్ష బెదిరింపులకు గురి చేయటం, దీనిని పై భారత్ ఎందుకు మోనంగా ఉందని ప్రశ్నించారు. గత ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను 420 వాగ్దానంలు చేసి అధికారులకు వచ్చిందని. హామీలను అమలు చేస్తామని చెప్పి ఆర్భాటంగా ప్రకటించి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ నేటికీ ఆరు గ్యారెంటీల్ని పూర్తిస్థాయిలో ప్రజలకు అందించలేదని 420 వాగ్దానాలని గంగలో కలిపారని ఆయన విమర్శించారు. పెన్షన్లు,ఫీజు రియంబర్స్మెంట్లో, ఆరోగ్యశ్రీ బిల్లులు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని అందించకుండా ఆ ఉద్యోగాల్ని హింస పెట్టడం ఎలా సరైనదని ఆయన ప్రశ్నించారు. రైతాంగానికి కావాల్సిన యూరియా కొరత కేంద్రం సృష్టిస్తే కేంద్రంపై పోరాడి సరిపడా యూరియాను తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. రాష్ట్రంలో యువత మహిళలు రైతులు కార్మికులు అందరూ సమస్యలతో ఎదుర్కొంటుంటే ప్రభుత్వం దానిపై పెట్టకుండా, వల్గర్ భాషతో కాలం గడుపుతుందని రంగారావు విమర్శించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచంద్రన్ కే రంగయ్యలు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మతాలను కులాలను రెచ్చగొడుతుందని,సార్ పేరుతో ఓటర్లు తొలగించి అన్ని రాష్ట్రాల్లో బిజెపి గెలవాలని చూస్తుందని, పౌరసత్వం పేరు మీద మైనారిటీలను బెదిరింపులు చేస్తుందని వారు అన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేయాలని కార్మికులు ఉద్యమిస్తున్న నూతన రైతు చట్టాలను ఎత్తివేయాలని రైతాంగ ఉద్యమిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని వారు అన్నారు ఎంజీఎన్ఆర్ రద్దుచేసి జి.రాంజీ చట్టం తేవటం ఉపాధి హామీ చట్టం లేకుండా చేయటమేనని వారు అన్నారు. ప్రభుత్వం దుమ్ముగూడెం నుండి నీటిని కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతానికి మొత్తానికి ఇవ్వాలని ఇల్లందు నియోజక వర్గానికి కూడా దుమ్ముగూడెం నీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పార్టీ సిద్ధం అవుతున్నట్లు,ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వర్లు చంద్రఅరుణ చిన్న చంద్రన్న ముద్ద బిక్షం కల్పన రాము నాయని రాజు జాటోత్ కృష్ణ ధర్మ భాస్కర్ కిషోర్ గోనెల రమేష్ రాయబారం వెంకటేశ్వర్లు వేల్పుల రమేష్ కల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో సమస్యలను పరిశీలించిన డెవలప్మెంట్ కమిటీ

**- సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు**



మధిర జనవరి 10 ప్రభాతవార్త :

మధిర మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాలతో శనివారం 19 20 డివిజన్లో అధికారులు కమిటీ సభ్యులు పర్యటించారు. మున్సిపాలిటీని అభివృద్ధి చేయటం కోసం ఏర్పాటు చేసిన మధిర డెవలప్మెంట్ అడ్వైజరీ కమిటీ పర్యటించటం జరిగింది. ఆ డివిజన్లో ప్రధాన సమస్య మురుగునీటి కాలువల గురించి ప్రజలు కమిటీ సభ్యులకు తెలిపారు. వార్డుల పరిధిలో ప్రతి గల్లీలో తిరిగిన డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కాలువలను పరిశీలించి వెంటనే కాలువ నిర్మాణ చర్యలు చేపడుతామని అన్నారు.మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్డెవలప్మెంట్ అడ్వైజరీ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, సిపిఐ పట్టణ నాయకులు బెజవాడ రవి,రంగా శ్రీనివాస్ రావు,తన్నీరు రామకృష్ణ, పారుపల్లి విజయ్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్, బోల్లెద్దు రాజేంద్ర ప్రజలు పాల్గొన్నారు

# తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం మస్జిద్ ప్రారంభ గొప్ప ధార్మిక సభ

- ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ అధ్యక్షులు హజ్రత్ మోలానా షేక్ ముజాహిద్, మండల అధ్యక్షులు మహబూబ్ పాషా



**బోనకల్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ముష్టికుంట్ల గ్రామంలో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం కొత్తగా నిర్మించిన మజీద్ ప్రారంభోత్సవంలో గొప్ప ధార్మిక సభ నిర్వహించడం జరుగుతుందని సభా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా ముస్లిం ఐక్యసంఘం అధ్యక్షులు బోనకల్లు మండలంముఖ్య అతిధులుహజ్రత్ మోలానా రిజ్వానుద్దీన్ సాహెబ్ మారుఫీ,షేకుల్ హదీస్ జామియా ఇస్లామియా ఇషాఅతుల్ ఉలూమ్ అక్కల్ కోవా మహారాష్ట్ర,తెలుగు ప్రసంగీకులు హజ్రత్ మోలానా అబ్దులు ముస్థఆన్ సాహెబ్ ,నాజీమ్ జామియా అతీఖుర్ రహ్మాన్ లిల్ బనాత్ అమరావతి, ఆం.ప్ర. మొదలగున్నవారు పాల్గొంటున్నారని. ఈ పవిత్రమైన గొప్పధార్మిక సభలో ముస్లిం సోదరలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనవలసిందిగా ముస్లిం ఐక్య సంఘం బోనకల్ మండల అధ్యక్షులు మహబూబ్ పాషా ,తెలిపారు.

# సింగవరం వద్ద బ్రిడ్జిని నిర్మించాలి

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :




దుమ్ముగూడెం మండలంలోని పలు ఏజెన్సీ గ్రామాలను కలుపుతున్న సింగవరం బ్రిడ్జిని నూతనంగా నిర్మించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకుడు సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో సింగవరం వద్ద నిర్మించిన బ్రిడ్జి నాసిరకంగా ఉండడంతో కుప్పకూలిపోయిందని అప్పటినుండి పట్టించుకునే నాధుడే లేడని ఆయన అన్నారు ప్రజాప్రతినిధులు ఆ ప్రాంత ప్రజలకు హామీలు ఇస్తున్నారే తప్ప బ్రిడ్జి నిర్మాణాన్ని ఇప్పటివరకు చేపట్టకపోవడం దురదృష్టకరమని ఆయన దుయ్యబట్టారు అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లాలంటే ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పిల్లర్లతో ఈ బ్రిడ్జి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాయం శివ బుద్ధుల ప్రసాద్ పలువురు మాస్ లైన్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా, హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక నూతన నర్సరీ ప్రారంభించిన సర్పంచ్ బానోతు జ్యోతి కొండ

బోనకల్, ప్రభాతవార్త : గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక భాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీని సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ కొండ శనివారం శుభారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ, గ్రామంలో పచ్చదనం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ నర్సరీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.గ్రామాన్ని పరిశుభ్రంగా, హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నర్సరీ ద్వారా వివిధ రకాల పూల మొక్కలు, ఔషధ మొక్కలు, నీడనిచ్చే మొక్కలను పెంచి గ్రామంలోని ఖాళీ స్థలాలు, రోడ్ల ఇరువైపులా, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నాటనున్నట్లు పేర్కొన్నారు.ఈ నర్సరీ గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా దోహదపడుతుందని, స్వచ్ఛ గ్రామ-హరిత గ్రామ లక్ష్య సాధనకు ఇది కీలకంగా మారుతుందని సర్పంచ్ జ్యోతి అన్నారు.గతంలో ఈ నర్సరీ స్మశానం వాటికి దగ్గర ఉండేదని అక్కడ మొక్కల సంరక్షణ ఇబ్బందికరంగా మారుతుందని అందుకనే ఆ నర్సరీని పంచాయతీ ఆఫీసు వెనక భాగంలో మార్చినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ నర్సరీని సద్వినియోగం చేసుకొని ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటాలని సర్పంచ్ కోరారు.



# మాంజా దారం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు సిఐ శ్రీలక్ష్మి

**- చంద్రుగొండలో గాలిపటాల షాపులను తనిఖీ చేసిన పోలీసులు**



ప్రభాతవార్త చంద్రుగొండ జనవరి 10:

నిషేధిత చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మీ తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి అబ్దుల్ రహిమాన్ సూచన మేరకు మండల కేంద్రంలో పతంగుల విక్రయ దుకాణాలలో ఎస్సై శివరామకృష్ణ తో కలిసి ఆమె తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పతంగులు ఎగురవేసే క్రమంలో చైనా మాంజలు వాడితే పిల్లల వేళ్లు తెగడంతో పాటు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. మాంజా రోడ్లు, కరెంట్ స్తంభాలు, బ్రిడ్జిలపై చిక్కుకోవడం వల్ల పక్షులు, వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. గాలిపటాలు ఎగర వేసేటప్పుడు కేవలం నూలు దారాలతో మాత్రమే ఎగరవేయాలన్నారు. ఎవరైనా చైనా మాంజలను విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సెయింట్ జోసఫ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

- సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన ఏర్పాట్లు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచు రుక్మిణి

సీనియర్ ఉపాధ్యాయురాలు సరస్వతి

**చంద్రుగొండ ప్రభాతవార్త జనవరి 10:** చంద్రుగొండ సెయింట్ జోసెఫ్




పాఠశాలలో శనివారం విద్యార్థులతో ముందస్తు సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. నాటి సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా



నేటి తరానికి తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లతా చిన్నారులకు భోగి వేడుక, గొబ్బెమ్మలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అలాగే విద్యార్థినీలు ఉపాధ్యాయులు అచ్చమైన తెలంగాణ సాంప్రదాయాలతో అలరించారు. సంక్రాంతి సమయంలో రైతులు పంట ఉత్పత్తులను విక్రయించి సంతోషంగా ఉంటారని అందుకే ఈ పండుగను ప్రతి ఇంటింటా ఘనంగా జరుపుకుంటారని ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం గాలి పటాలను ఎగురవేసి ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, సీనియర్ ఉపాధ్యాయురాలు సరస్వతి పాల్గొని చిన్నారులతో కలిసి ఆడి పాడారు, అనంతరం చిన్నారులు వేసిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ బినిత, స్కూల్ కోఆర్డినేటర్ షాహిద్, ఆఫ్రిద్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, జనవరి 10, ప్రభాతవార్త:



వీఎం బంజర్ సప్తపది ఫంక్షన్ హాల్ నందు శనివారం జరిగిన పెనుబల్లి మండల పరిధిలోని రామచంద్రరావు బంజర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ సివిల్ కాంట్రాక్టర్ బోడ గోపులు దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై గోపులు చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మాజీ జడ్పీటీసీ చెక్కిలాల మోహనరావు, కోట ప్రభాకర్, బోడ కరుణ, షేక్ గౌస్, యలమర్తి శ్రీను, యలమర్తి రాంబాబు, మరకాల చంటి, మరకాల వెంకీ, ఇమ్మడి వెంకటేశ్వరావు, మరకాల రాంబాబు, బోడ తులసి, పరిగడుపు రాములు తదితరులు పాల్గొన్నారు.

# రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేతకు కుట్ర: టిపిటిఎఫ్

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కుట్ర పన్నుతున్నదని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ అధ్యక్షతన జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ కౌన్సిల్ సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగానికి నిధుల కేటాయింపులో కోత పెడుతూ,ఉపాధ్యాయుల ఖాళీ పోస్టులను నింపకుండా,పాఠశాలల భౌతిక పరిస్థితులు మెరుగుపరచకుండా,ప్రభుత్వ విద్యను ప్రభుత్వం ప్రజలకు దూరం చేస్తున్నదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో భాగంగా వికసిత్ భారత్ శిక్షా అధస్టాన్ 2025 బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని,సిలబస్లో మతాన్ని చొప్పించి విద్యను కాషాయీకరణ చేయుటకు పూనుకున్నదని,దీన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. దేశంలో విద్యను ప్రైవేటు శక్తులకు అప్పగిస్తూ,బడుగు బలహీనవర్గాలకు విద్యను అందకుండా చేస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని,అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను సాధించు కోవాలని కోరినారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యా




పరిరక్షణ కమిటీ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వై.అశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి ఎం.సోమయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రవిచంద్ర,కార్యవర్గ సభ్యులు వి.మనోహర్ రాజు,టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు,పివైఎల్ జిల్లా అధ్యక్షులు పి.మంగయ్య,పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శిలు డి.ప్రణయ్ కుమార్,ఎం.శివ ప్రశాంత్, డి.ప్రణయ్ కుమార్,టీపీఎఫ్ జిల్లా కార్యదర్శి వై.ప్రశాంత్ తదితరులు ప్రసంగించారు.అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎం.రామాచారి,అధ్యక్షులుగా జి.హరిలాల్,అసోసియేట్ అధ్యక్షులుగా డి.శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా పహీం బాయ్,పి.మంగయ్య, పి.రవి,ఎం.అంతోని,పి.సత్యనారాయణ,ఎండి.మోలానా,సిహెచ్.వెంకన్న,ప్రధాన కార్యదర్శిగా వి.వినోదిని, అసోసియేట్ ప్రధాన కార్యదర్శిగా బి.బ్రహ్మచారి, కార్యదర్శులుగా ఎం.శివ ప్రశాంత్,డి.ప్రణయ్ కుమార్,సిహెచ్.రమేష్,కె.వెంకటేశ్వర్లు,పి.నాగభూషణం ఎన్నికయ్యారు.

# జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల జట్లు ఎంపికలు

కల్లూరు, జనవరి 10, ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల జట్టులను కల్లూరు లోని మినీ స్టేడియం క్రీడ మైదానంలో శనివారం ఎంపిక చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి బాలురు బాలికలు 138 మంది పాల్గొన్నారు. న్యాయ నిర్ణీతగా వ్యాయామ ఉపాధ్యాయులు 20 మంది పాల్గొన్నారు. క్రీడాకారులకు ఆశ్రిత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సౌకర్యాలను ఏర్పాటు చేశారు నరాల సాంబశివరెడ్డి దంపతులు వారికి క్రీడా దుస్తులు అందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి వీరరాఘవయ్య కమిటీ సభ్యులు సున్నం ప్రసాద్ చలమాల కృష్ణయ్య కే రాధాకృష్ణ గౌతంరెడ్డి అనంతలక్ష్మి మ్మ పాల్గొన్నారు. పిఎస్ఆర్ ట్రస్ట్ వారు సహకరించారు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.